




# విజయభాను

45వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, గురువారం 13-01-2022 VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 99 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## తెలుగు ప్రజలకు సీఎం వైఎస్ జగన్
## సంక్రాంతి శుభాకాంక్షలు



తాడేపల్లి: మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను సీఎం వివరించారు. 'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని సీఎం జగన్ అన్నారు. 'భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని.. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలి' అని ఆయన ఆకాక్షించారు.

## ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించిన సీఎం జగన్






అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం గుంటూరు జిల్లాలో పర్యటించారు. విద్యానగర్‌లోని ఐటీసీ హోటల్స్ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో ఐటీసీ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు.

ఐటీసీ పలు అవకాశాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. అందులో ఒకటిగా గుంటూరులో ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గుంటూరు? నగరంలో ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను నెలకొల్పడం ఆనందం కలిగిస్తోందని సీఎం చెప్పారు.

ఐటీసీ భాగస్వామ్యంతో ముఖ్యంగా వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ముందుకు వెళ్తామని సీఎం జగన్ పేర్కొన్నారు.

## విద్యా రంగంలో ఏపీ భేష్

- రాష్ట్రంలో 9 మినీ లెదర్ పార్కులు ఏర్పాటు
- మొదటి విడతలో నాలుగు పార్కులు
- పచ్చ పైత్యం ముదిరిపోయింది
- ట్విట్టర్ వేదికగా ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంస్కరణలు చాలా బాగున్నాయని జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా మండలి, ఇతర రాష్ట్రాల విద్యారంగ ప్రతినిధులు కితాబిచ్చారని రాజ్యసభ సభ్యులు,వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై స్పందించారు. నాడు నేడుతో మౌలిక సదుపాయాలు పెరిగి మంచి ఫలితాలు వచ్చాయని ఎన్సీఈఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసించారని అన్నారు. అమ్మ ఒడితో డ్రాపవుట్లు తగ్గి చేరికలు గణనీయంగా పెరిగాయని అన్నారు.

చర్మకారుల ఉపాధి, శిక్షణకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో 9 మినీలెదర్ పార్కులు ఏర్పాటు చేస్తోందని, తొలిదశలో విజయనగరం, చిత్తూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల్లో ఒక్కొక్కటి ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఆయాచోట్ల భవన నిర్మాణం, యంత్రాల ఏర్పాటు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.

ఒక్కో పార్కుకు రూ.4.37 కోట్ల నుంచి రూ.5.75 కోట్లు మంజూరు చేసిందని ఎకరం స్థలంలో పాదరక్షల తయారీతో పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది కుటుంబాలకు మేలు చేకూరుతుందని అన్నారు.

'పచ్చ' మందకు పైత్యం బాగా ముదిరిపోయిందని, ఆంధ్రప్రదేశ్ చచ్చిపోయిందని, వరల్డ్ మ్యాప్ లోంచి ఏపీ అదృశ్యమైందని చెప్పుకుంటున్నారని తెలిపారు. 5 కోట్ల మంది వీళ్లకు మనుషుల్లా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. అధికారం పోగొట్టుకుని పొర్లిపొర్లి ఏడుస్తున్నారని అన్నారు. మా బాబే సీఎం అని గ్రాండ్ గా ఒక సినిమా తీసుకుని మురిసిపోవాలే తప్ప పచ్చ పైత్యానికి వేరే మందులేదని అన్నారు.



తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమల చేరుకున్న సిజేఐ ఎన్వీ రమణ. పద్మావతి అతిథి గృహం వద్ద స్వాగతం పలికిన టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి

### జిల్లాలో కోవిడ్ ను ఎదుర్కోడానికి
## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కోవిడ్ కేర్ సెంటర్ల లో ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలి
- నోడల్ అధికారులు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించాలి

జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్): జిల్లాలో కోవిడ్ కేసులు పెరుగుతున్నందున సంబంధిత నోడల్ అధికారులు అందరు వారికి కేటాయించిన పనులలో నిమగ్నం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆదేశాలు తరువాయి 2లో..

### స్టూడెంట్ లీడర్ అనుభవంతోనే రాజకీయాల్లో ఎదిగా : చంద్రబాబు



అమరావతి: నేటి యువత, నిపుణులు రాజకీయాల్లోకి రావాలని తెదేపా అధినేత చంద్రబాబు ఆకాంక్షించారు. తెదేపాలో ఇంటర్న్ షిప్ పూర్తి చేసిన 28 మంది విద్యార్థులు, నిపుణులు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనను కలిశారు. రెండు నెలల పాటు పార్టీలోని వివిధ విభాగాల్లో, వివిధ అంశాలపై చేసిన పరిశోధనను నివేదిక రూపంలో అందించారు. ఇంటర్న్ షిప్ చేసిన 28 మందికి ధ్రువీకరణ పత్రాలను చంద్రబాబు తరువాయి 2లో..






## విద్యార్థులు అందరికన్నా మిన్నగా ఉండాలి

- ఫిబ్రవరిలో గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించనున్న సిఎం
- రాష్ట్ర పురపాలక శాఖామంత్రి బొత్స సత్యనారాయణ
- మూడేళ్లలో విద్యకు లక్ష కోట్లు ఖర్చు చేశాం
- రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్
- జెఎన్‌టియులో నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన



విజయనగరం (విజయభాను న్యూస్) : అందరిలో ఒకరిలా కాకుండా, అందరికన్నా మిన్నగా ఉండేందుకు విద్యార్థులు కృషి చేయాలని, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రతీ విద్యార్థీ ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని, దానిని సాధించేందుకు కృషి చేయాలని కోరారు. స్థానిక జెఎన్‌టియు విశ్వవిద్యాలయంలో నిర్మించనున్న నూతన భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం జరిగింది. సుమారు రూ.17.99 కోట్లతో అకడమిక్ బ్లాక్, రూ.3.25 కోట్లతో బాలికల హాస్టల్, రూ.1.25కోట్లతో సివిల్ ఇంజనీరింగ్ ల్యాబ్, రూ.1.25 కోట్లతో మెటలర్జికల్ ఇంజనీరింగ్ ల్యాబ్, రూ.1.20 కోట్లతో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను, మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు.

అనంతరం కళాశాల మైదానంలో జరిగిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో, స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ స్వామీ వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయుడని కొనియాడారు. విజయనగరం జిల్లాలో జెఎన్‌టియు క్యాంపస్‌ను నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఏర్పాటు చేశారని, ఆయన తనయులు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి, పూర్తిస్థాయి విశ్వవిద్యాలయంగా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చి, జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తారని మంత్రి వెల్లడించారు. ఈ విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఉన్న 80 ఎకరాలకు అదనంగా, మరో 40 తరువాయి 2లో..

# విశాఖ ఉక్కు కర్మాగారంలో అగ్నిప్రమాదం



గాజువాక (విజయ భాను న్యూస్ ): విశాఖ ఉక్కు కర్మాగారంలో నిత్యం అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి. గత నెలలో కన్వేయర్ బెల్ట్ తెగి ఉక్కు ద్రవం నేలపాలైంది. కార్మికులెవరికి ఎటువంటి ప్రమాదం సంభవించక పోవడంతో కార్మికులు, యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. . మళ్ళీ అటువంటి ఘటనే బుధవారం చోటుచేసుకుంది. కోకో వన్ లో కన్వేయర్ బెల్ట్ దగ్ధమై ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాతులను మెరుగైన చికిత్స నిమిత్తం ఆస్పిటల్ కు తరలించారు. సంఘటనా స్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలార్పుతున్నారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.



# పోలీసులకు బూస్టర్ డోస్ వ్యాక్సిన్



కంచరపాలెం (విజయభాను న్యూస్) : కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు లకు బుధవారం మ్యాక్ సెంటర్ వైద్యులు బస్టర్ డోస్ వ్యాక్షన్ నిర్వహించారు. ఈమేరకు ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించిన బస్టర్ డోస్ కార్యక్రమానికి సంబందిచి ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ సి.ఐ సి.హెచ్ ఉమాకాంత్ ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. బస్టర్ డోస్ వ్యాక్షన్ కార్యక్రమాన్ని వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీ పాదరావు నేరుగా పర్యావేక్షించారు. బస్టర్ డోస్ వ్యాక్షన్ కార్యక్రమంలో బాగంగా పెద్ద ఎత్తున పోలీసు లు బస్టర్ డోస్ వ్యాక్షన్ ను వినియోగించుకున్నారు .

# అనుమానాస్పదంగా విద్యార్థిని మృతి....



కంచరపాలెం (విజయభాను న్యూస్) : అనుమానాస్పదంగా డిగ్రీ విద్యార్థిని మృతి చెందిన సంఘటన తాటిచెట్లపాలెం ప్రాంతంలో చోటు చేసుకుంది. బుధవారం వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక 80 అడుగుల రోడ్డులో నివాసముంటున్న శిరీషా (21) జ్ఞానాపురంలోని సెంట్ జోసఫ్ మహిళా డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతోంది. ఒకపక్క చదువుతూ, మరోపక్క డాటా ఎంట్రీ ఆపరేటర్ గా శిరీష పనిచేస్తుంది. ఈమె తల్లిదండ్రులకు ఒకే ఒక్క కుమార్తె. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి ఇంట్లోని కుటుంబ సభ్యులతో శిరీషకు గొడవ జరిగినట్టు ఆమె స్నేహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తన గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే పోలీసులు సమాచారం అంది వచ్చే లోపే శిరీష మృతదేహాన్ని కిందకి దించి వేసినట్టు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమీల తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి నాలుగో పట్టణ ఎస్ఐ ప్రమీల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రయివేట్ బస్సు సీజ్ ..



విశాఖపట్నం : (విజయభాను న్యూస్) : పండగల వేల నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు లపై రవాణాశాఖ అధికారులు కొరడా జులిపిస్తున్నారు. ఈమేరకు హైదరబాద్ నుండి ఇటువంటి పర్మిట్ లేకుండా భువనేశ్వర్ వెళ్తున్న ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు ను అగనంపూడి టోల్ ప్లాజా వద్ద రవాణాశాఖ అధికారులు గుర్తించారు. బస్సు కి అనుమతులు లేకపోవటంతో బస్సు ను సీజ్ చేసి అర్ .అండ్ .బి కూడలి వద్ద నున్న డ్రైవింగ్ ట్రాక్ వద్దకి తరిలించారు. దింతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదర్కొన్నారు. అయితే ట్రావెల్స్ నిర్వహకులు మరో బస్సు ను ఏర్పాటు చేసి ప్రయాణికులను తరిలించారు .



అరిలోవ లో నూతన సబ్ పోస్ట్ ఆఫీస్ ను విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ప్రారంభించారు

# కార్పొరేటర్ చొరవతో అందుబాటులోకి చేతి బోరు



మధురవాడ (విజయభాను న్యూస్) : మరమ్మతులకు గురై మూలానపడ్డ చేతి బోరును 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత చొరవతో వినియోగంలోకి తెచ్చారు. జీవీఎంసీ 5 వ వార్డు పరిధిలో గల గాంధీనగర్ లో చాలా కాలం క్రితం పాడైపోయిన చేతి బోరింగ్ ని స్థానిక కాలనీ వాసుల పిర్యాదు మేరకు నీటి విభాగం అధికారులుతో మాట్లాడి బుధవారం బోరుకి మరమ్మతులు నిర్వహించి అందుబాటులోకి తీసుకురావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మొల్లి లక్ష్మణరావు, గాంధీనగర్ కోలోని అధ్యక్షులు ఇయ్యపు ఎర్రినాయుడు, సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

# కె వి ఆర్ క్యాలెండర్ ని ఆవిష్కరించిన గంటా



మధురవాడ (విజయభాను న్యూస్) : టిడిపి నాయకుడు కె.వి.ఆర్ క్యాటరింగ్ అధినేత గురునాథ్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న కె.వి.ఆర్ క్యాటరింగ్ క్యాలెండర్ ని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం తన నివాసంలో ఆవిష్కరించి సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిక్కాల విజయ్ బాబు, 6 వార్డు టిడిపి అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలి



గాజువాక (విజయభాను న్యూస్) : మల్కాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో జరుగుతున్న కోవిద్ వ్యాక్సినేషన్ ను వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో ఓపీ, వైద్య సిబ్బంది పనితీరుపై ఆరా తీసారు. అలాగే ఫ్రంట్ లైన్ సిబ్బంది, హెల్త్ వర్కర్స్ కు వేస్తున్న వ్యాక్సినేషన్ ను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కోవిద్ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. ప్రస్తుతం కోవిద్ మహమ్మారి విలయతాండవం చేస్తున్నందున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు కోవిద్ నిబంధనలను పాటించాలని సూచించారు. 15 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు లోపు పిల్లలతో పాటు రెండవ డోసు వేసుకొని 9 నెలల పూర్తయిన హెల్త్ వర్కర్స్, ఫ్రంట్ లైన్ వారియర్స్, 60 సంవత్సరాల వయస్సు దాటిన వారికి వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఆయా కేటగిరిల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ సబ్నమ్, మల్కాపురం ఏరియా మలేరియా సూపర్ వైజర్ డి శ్రీనివాసరావు, పారిశ్రామిక ప్రాంతం వైకాపా ఇన్ చార్జ్ డిపో సత్యనారాయణ, నాయకలు నరేష్, చట్టి నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## జిల్లాలో కోవిడ్ ను ఎదుర్కోడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జారిచేశారు. బుధవారం సాయంత్రం కలెక్టర్, కోవిడ్ నోడల్ అధికారులు, వైద్యాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు కోవిడ్ విధుల నిర్వహణలో అధికారులందరికి అనుభవం ఉన్నప్పటికి ఎక్కడా ఎటువంటి సమస్య రాకుండా ప్రతి అధికారి స్వయంగా వేల్లి పరశీలించి తగుచర్యలు తీసుకోవాలన్నారు. కోవిడ్ పేషంట్లకు వైద్య సేవలు ముఖ్యమన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులు , సిబ్బంది, డబల్ మాస్క్ లు ఉపయోగించాలన్నారు. స్వీయ రక్షణపై శ్రద్ద పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెస్టింగ్ మేనేజ్ మెంట్ కమిటి, కోవిడ్ కేర్ సెంటర్ కమిటీ, హెల్ప్ డెస్క్ కమిటి, ఆక్సిజన్ మేనేజ్ మెంట్ కమిటి , రిపోర్ట్స్ కమిటి, కోవిడ్ హస్పటల్ మేనేజ్ మెంట్, హెూమ్ క్వారంటైన్ మరియు హెూం ఐసోలేషన్ కమిటి , మేడిసిన్స్ కమిటీ, ఆంబులెన్స్ మేనేజ్ మెంటు, కాంట్రాక్ట్ ట్రేసింగ్ అండ్ కంటైన్ మెంటు కమిటీ లాబ్, 104 కాల్ సెంటర్, మాన్ పవర్ మేనేజ్ మెంటు, తదితర కమిటీల నోడల్ అధికారులతో వారి విధుల నిర్వహణ, ఏర్పాట్లు, సమస్యలు, తదితర విషయాలపై నిశితంగా సమీక్ష గావించారు. ఎ.ఎం.సి ప్రిన్సిపాల్ మరియు కె.జి.హెచ్. సూపరింటెండెంట్ లు అవసరమైన ఎక్విప్ మెంటు ఏర్పాటు చేసుకోవాలని అందుకు అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని సి.పి.ఓ ను ఆదేశించారు. టెస్టింగ్ అయిన వెంటనె రిపోర్టులు సత్వరమె అందించాలని, అందుకు గాను అర్బన్, రూరల్, ఏజేన్సీ ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లు గావించాలన్నారు. ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం సహించేది లేదన్నారు. 108 అంబులెన్స్ ల మరమ్మత్తుల నిమిత్తం డి.టి.సి. కి నిదులను మంజూరుగావించారు. వాటిని వెంటనే అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు. టెస్టింగ్ ల్యాబ్ లలో 3 షిప్ట్ లలో విధులు నిర్వహణకు ప్రొసిడింగ్స్ జారీ గావించాలని ఎ.ఎం.సి ప్రిన్సిపాల్ కు సూచించారు. ప్రతి రోజు టెస్టింగ్ ల్యాబ్ కు వెళ్లి పరిశీలన గావించాలన్నారు. 104 కాల్ సెంటర్ కు వస్తున్న కాల్స్, వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎం.పి.డి.ఓలు ఇంచార్జిలుగా 104 కాల్ సెంటర్లు వెంటనే అందుబాటులో కి రావాలన్నారు. జిల్లా పరిషత్ సి.ఇ.ఓ ఈ విషయంపై దృష్టి పెట్టి ఫీడ్ బ్యాక్ తెలియజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు,పిఓ, ఐటిడిఎ, రోణంకి గోపాలకృష్ట, కోవిడ్ నోడల్ అధికారులు, ఎం.పి.డి.ఓ.లు పాల్గొన్నారు.

# విద్యార్థులు అందరికన్నా మిన్నగా ఉండాలి




ఎకరాలను కేటాయిస్తామని ప్రకటించారు. కొత్తగా పరిశోధనా శాలలు, ఆడిటోరియం, పరిపాలనా భవనం నిర్మాణానికి నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. 26వ జాతీయ రహదారి నుంచి జెఎన్‌టియు వరకు 80 అడుగుల విస్తీర్ణంలో డబుల్ రోడ్డును నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యపై ఖర్చు చేసే ప్రతీ పైసా, మానవాభివృద్ధికి, సమాజాభివృద్ధికి పెట్టుబడిగా తమ ప్రభుత్వం భావిస్తోందని మంత్రి బొత్స అన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే డబ్బు అంతా ప్రజల డబ్బు అని, దానిని సార్ధకం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. కష్టపడి చదవాలని, గొప్ప వ్యక్తులుగా ఎదగాలని కోరారు. ఒక వ్యక్తి ఉన్నత స్థానానికి ఎదిగితే, ఆ వ్యక్తి కుటుంబానికే కాకుండా, ఆ ఊరికి, ఆ రాష్టానికి కూడా గొప్ప పేరు వస్తుందని సూచించారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతీఒక్కరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని మంత్రి కోరారు.

రాష్ట్ర విద్యాశాఖామంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, విద్య, వైద్యం, వ్యవసాయం తమ ప్రభుత్వానికి ప్రాధాన్యతాంశాలని పేర్కొన్నారు. విద్యకు ఎనలేని ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌లో దాదాపు 16 శాతాన్ని కేటాయించి, ఈ 31 నెలల్లోనే సుమారు లక్ష కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం ఖర్చు చేసిందని వెల్లడించారు. విద్యలో అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో, విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలకు, ఉత్తమ పద్దతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. పేదరికం విద్యకు అడ్డుకాకూడదని, ఉన్నత విద్య దూరం కాకూడదన్న గొప్ప సంకల్పంతో, పూర్తి ఫీజు రీఎంబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విద్యను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఫౌండేషన్ స్కూల్స్, శాటిలైన్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ప్రయివేటు విద్యాసంస్థలకు వందల ఎకరాలను ధారాదత్తం చేసి, ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. డబ్బుంటేనే ఉన్నత విద్య అన్న అభిప్రాయాన్ని, నాటి ప్రభుత్వం కల్గించిందని ఆరోపించారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో కూడా 35 శాతం సీట్లను పేదలకు కేటాయించేలా చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిదేనని కొనియాడారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్న తమ విధానంలో భాగంగా, విజయనగరం, ప్రకాశం జిల్లాలకు కొత్తగా యూనివర్సిటీలను మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే ప్రతీ పార్లమెంటు నియోజకవర్గానికీ ఒక నైపుణ్యాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సురేష్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థికీ ఉన్నత లక్ష్యాలు ఉండాలని సూచించారు. ఎన్నో అంతర్జాతీయ వ్యాపార సంస్థలకు సిఇఓలుగా భారతీయులే ఉన్నారని, సిఇఓలకు మన దేశం పేరుగాంచిందని పేర్కొన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని, ఉన్నత స్థానానికి ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని, మనల్ని మనమే స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని కలెక్టర్ సూచించారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను), గజపతినగరం ఎంఎల్‌ఏ బొత్స అప్పలనరసయ్య, జెఎన్‌టియు కాకినాడ వైస్ ఛాన్సలర్ జివిఆర్ ప్రసాదరాజు, ఛీఫ్ ఇంజనీర్ వి.శ్రీనివాసరావు, విజయనగరం ప్రిన్సిపాల్ జి.స్వామినాయుడు, ఇసి మెంబర్ డి.భవానీ, రిజిస్ట్రార్ ఎల్.సుమలత, రెక్టార్ కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ లీడర్ అనుభవంతోనే రాజకీయాల్లో ఎదిగా : చంద్రబాబు

అందించారు. ఈ సందర్భంగా వారితో కొద్ది సేపు ముచ్చటించారు. "ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాల పట్ల యువత ఆసక్తి చూపడం లేదు. విద్యార్థులు సైతం రాజకీయాలను, నేతలను పరిశీలించాలి. ప్రజా విధానాలు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయి. నాకు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేదు. యూనివర్సిటీ స్థాయిలో స్టూడెంట్ లీడర్‌గా పనిచేసిన అనుభవంతోనే రాజకీయాల్లో ఎదిగాను. నేటి రాజకీయాలను, నేతలను చూసి యువత 'మా కర్మ' అని అనుకుంటున్నారు. విద్యార్థులు, యువత ఒక గమ్యంతో ముందుకు వెళ్లాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.



విజయనగరం పర్యటన కు వచ్చిన విద్యాశాఖ మంత్రి ఆదిములపు సురేష్ ని విశాఖపట్నంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందరభంగా వారు పలు అంశాలు చర్చించారు.

## శ్రీ కర్రి అప్పలస్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# పేదలకు బట్టలు నిత్యావసరాలు పంపిణీ





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీ కర్రి అప్పలస్వామి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గౌరవ మంత్రివర్యులు శ్రీ ముత్తం శెట్టి శ్రీనివాసరావు గారి ఆదేశాల మేరకు మానవసేవే మాధవసేవగ తలచి సంక్రాంతి పండుగ సందర్భంగా నిరాశ్రయులైన పేద వృద్దులకు ఈ రోజు దుప్పట్లు, చీరలు, ఇరువది ఐదు కేజీల బియ్యం పది కేజీల కంది పప్పు, ఐదు లీటర్ల వంట నూనె పది కేజీల పంచదార పది కేజీల గోధుమ పిండి పది కేజీల చింతపండు వివిధ రకాల ఇరువది ఐదు కేజీల కూరగాయలు సబ్బులు, షాంపూలు ఐదుగురు మహిళలు కు కొట్యాడ రాములు జొన్నాడ అప్పలనరసమ్మ తిమడాని వరాలమ్మ, తిమడాని సన్యాసమ్మ, పంచదార్ల అప్పలనరసమ్మ వీరిరువురికీ ట్రస్ట్ చైర్మన్ కర్రి అప్పలస్వామి పంపిణీ చేయుట జరిగింది. ఈ సందర్భంగా కర్రి అప్పలస్వామి మాట్లాడుతూ కరోనా విపత్తు సమయంలో 108 రోజులు ఈ 98 వ వార్డులో అనేకమందికి అనేక సేవా కార్యక్రమాలు ఈ ట్రస్ట్ ద్వారా అందించటం జరిగిందని అన్నారు. శ్రీ కర్రి అప్పలస్వామి ట్రస్ట్ అంటే పేదల పెన్నిధిగా పెద్దలను యువకులను సేవల పట్ల ఆసక్తి గలవారిని కలుపుకుంటూ మరిన్ని సేవలు చేయటానికి నావంతు కృషి చేస్తామని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కొలుసు గురునాధరావు, లోగిశ గణేష్, కర్రి సీత, కర్రి కామరాజు, మీసాల శివ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా
# మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందాం





పాడేరు (విజయభాను న్యూస్) : టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్ ఆదేశాల మేరకు యువజన దినోత్సవం, అలాగే స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందాం, అనే నినాదంతో అరకు పార్లమెంట్, జి. మాడుగుల మండలం కునేటి గ్రామంలో శ్రమదానం కార్యక్రమంలో భాగంగా కునేటి జి.టి. డబ్ల్యూ. ఎ. స్కూల్ పరిధిలో ఉన్నటువంటి పొదలు, చెత్త తొలగించి సమాధానం కార్య క్రమం చేపట్ట డం జరిగింది. ఈ కార్యక్రమంలో తామర్ల సత్య నారాయణ టి.ఎన్. ఎస్.ఎఫ్ అరకు పార్ల మెంట్ అధ్యక్షులు, వనుగు త్రినాథ్ టి. ఎన్. ఎస్. ఎఫ్ అరకు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శి, జర్సింగి నాని టి.ఎన్.ఎస్.ఎఫ్ అరకు పార్లమెంట్ కార్యదర్శి, స్కూల్ స్టూడెంట్స్ తది తరులు పాల్గొనడం జరిగింది.

## నరసాపురంలో పాడి రైతులకు
# 13.46 లక్షల పండగ బోనస్ పంపిణీ

### - విశాఖ డైరీ సేవలు మరువలేనివి - డైరీ డైరెక్టర్ పవన్ కుమార్



విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ చేతుల మీదుగా పాడి రైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న దృశ్యం

చోడవరం (విజయ భాను న్యూస్): మండలంలోని నరసాపురం గ్రామం లోని పాల ఉత్పత్తి దారుల సంస్థ పాడి రైతులకు సంక్రాంతి పండుగ కానుకగా13.46 లక్షల726 రూపాయల నగదును బుధవారం పంపిణీ చేశారు. పాల సంఘం అధ్యక్షులు ఆడారి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేరు పురం పాల సంఘం అధ్యక్షులు, విశాఖ డైరీ డైరెక్టర్ దాడి పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు అందజేశారు. అలాగే పాల సంఘంలో అధికంగా పాలు పోసిన పాడి రైతు ఆడారి వెంకట అప్పారావు కు25,548 రూపాయల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు.

అనం తరం డైరీ డైరెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ విశాఖ డైరీ సేవలు మరువలేనివని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత పాడి రైతులకు వరమని అన్నారు. రైతులకు కష్టకాలం లో విశాఖ డైరీ ఎన్నో రకాలుగా సేవలు అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఏరియా అసిస్టెంట్ మేనేజర్ జి రాము, సంఘ కార్యదర్శి, బొడ్డేడ వెంకట అప్పారావు, కార్యవర్గ సభ్యులు పాడి రైతులు పాల్గొన్నారు.

## టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యుల
# నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్): టీచర్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో పద్మనాభం భీమిలి పరిసర ప్రాంత నిరుపేద వృద్ధులకు టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యుల ఆర్థిక సహకారంతో దుప్పట్లు, రొట్టెలు ,పలాలు అందజేశారు

ఈ సందర్భంగా...

టీచర్స్ హెల్ప్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు మరగడ రామకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక చేయూత అందించే ఉద్యోగులు వలన ఇటువంటి కార్య క్రమాలు జరుగుతున్నాయని సమాజంలో అందరూ కూడా ఎటువంటి సహాయ కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముత్యాలరావు, సత్య బాపిరాజు, చిరంజీవి ముని పైడి నాయుడు హరీష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పూడిమడకలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : మత్స్యకార గ్రామమైన పూడిమడకలో స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవ యూత్ ఆర్గనైజేషన్ అద్యక్షులు చోడిపల్లి అప్పారావు , కార్యదర్శి మేరుగు అప్పలనాయుడు ఆద్వర్యంలో బుధవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా హజరైన శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ పాలక మండలి సభ్యులు వాసుపల్లి జానకిరామ్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందడు అన్నారు . అనంతరం అతిధిలు చేతులు మీదుగా 500 మంది వృద్దులకు దుప్పట్లు , 50 మంది పిల్లలకు స్కూలు బ్యాగ్ లు , రక్తదానం చేసినవారికి షీల్డులు , సర్టిఫికెట్లు అందజేశారు . ఈ కార్యక్రమంలో అక్షరభారతి సొసైటీ అధ్యక్షులు మైలపల్లి వెంకటరమణ, రెండువ వైస్ ఎంపీపీ అల్లంపల్లి లక్ష్మి అప్పారావు, ఉపాధ్యాయులు రాగల బలరాం , ఎంపిటీసీ మేరుగు అరుణ , వెటర్నరీ వైద్యులు ధోని కోదండరావు , వార్డు మెంబరు మేరుగు అప్పలరాజు, మేరుగు రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# థర్డ్ వేవ్ పై అధికారులు అప్రమత్తం

## ఐటీడీఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ



పాడేరు (విజయభాను న్యూస్) : కోవిడ్ థర్డ్ వేవ్ ను ఎదుర్కొనేందుకు ఏజెన్సీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ స్పష్టం చేశారు. మన్యంలో కోవిడ్ నివారణకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని చెప్పారు. వైద్య ఆరోగ్యశాఖ, తహశీల్దార్లు ,ఎంపిడివోలు, మండల ప్రత్యేక అధికారులు, మెడికల్ సూపర్వైజర్లు, వైద్య అధికారులతో ఐటిడిఎ కార్యాలయం నుండి బుధవారం విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ నివారణకు చేపట్టవలసిన వివిధ విధివిధానాలను అధికారులకు వివరించారు. పర్యాటక ప్రాంతా లను తహసిల్దార్లు, ఎంపీ డీవోలు తనిఖీ చేయాలని ఆదేశిం చారు.మాస్క్ వినియోగించాలని పర్యాటకులకు ప్రవేశం నిషేధిం చాలని సూచించారు. నైట్ కర్ఫ్యూ అమలు చేయాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఫ్రంట్లైన్ వారియర్ లకు బూస్టర్ డోసు వ్యాక్సినేషన్ వేయా లన్నారు. 15 నుండి 18 ఏళ్ల వయస్సు కలిగిన వారందరికీ వ్యాక్సిన్ చేయాలని చెప్పారు .గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కోవిడ్ సేవలు అందించాలన్నారు. కోవిడ్ నివారణలో వైద్య అధికారులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వి.అభిషేక్ ,డివిజనల్ పంచాయతీ అధికారి పి ఎస్ కుమార్, ప్రాజెక్టు వ్యవసాయ అధికారి భాస్కరరావు ,డిఈవో ఏజెన్సీ రమేష్ ,హౌసింగ్ ఈఈ రఘుభూషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ అధ్యక్షుడిగా విష్ణుమూర్తి



యానాం (విజయభాను న్యూస్) : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా విష్ణుమూర్తిని ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిబ్బంది విష్ణుమూర్తిని గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు ఇటీవల కాలంలో సిబ్బందికి వేతనాలు సకాలంలో అందక పోవడం, సిబ్బందికి రావలసిన పే కమిషన్ ఇంక్రిమెంట్లు ప్రభుత్వ అందించకపోవడం తదితర అంశాలపై నిరంతరం నిరసనలు,అందోళనలు పుదుచ్చేరి వ్యాప్తంగా చేపడుతున్న తరుణంలో వారి హక్కులను రాజ్యాంగబద్ధంగా పోరాడి పొందేందుకు విష్ణుమూర్తిని ఎన్నుకోవడం జరిగిందని పలువురు కొనియాడారు ఈ సందర్భంగా సిబ్బంది విష్ణుమూర్తిని సత్కరించారు ఈకార్యక్రమంలో ఎఇ రాము , నూకాంబరం ,కర్రి రాంబాబు, గోపీ, మాదవస్వామి ,గూటం రాం బాబు తదితరులు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Defendants

**NOTICE**

**D-1** Sri.Bhamidi Rama Rao, S/o Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 24-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.224/2020 IN O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Petitioners/Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Respondents/Defendants

**NOTICE**

**R-1** Sri.Bhamidi Rama Rao, S/o.Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 24-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**I.A.283/2020 IN O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Petitioners/Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Respondents/Defendants

**NOTICE**

R-1 Sri.Bhamidi Rama Rao, S/o Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 24-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT VISAKHAPATNAM**
**O.S.No.78/2020**

**Between:**
**Canara Bank (E-Syndicate Bank) rep by its Branch Manager, Dci Branch (E-Seethammadhara Branch), Visakhapatnam .... Plaintiff**
**And:**
**Madhavi Peta and another .... Defendant**

**NOTICE TO THE DEFENDANTS 1 AND 2:**
**DEFENDANTS 1 AND 2:**
**1) Madhavi Peta,** W/o Satyaji Peta, Hindu, aged: about 43 years, Residing at D.No.45-2-40/12, Ramachandra Nagar, Near 80 Feet Road, Akkayyapalem, Visakhapatnam-530016.
**2) Satyaji Peta,** S/o Ramana Rao, aged 45 years, Residing at D.No.45-2-40/12, Ramachandra Nagar, Near 80 Feet Road, Akkayyapalem, Visakhapatnam-530016.

Please take notice that the Plaintiff-Bank herein filed the above suit for recovery of an amount of **Rs.3,63,010.52 Ps.** (Rupees Three Lakhs Six Thousand Three Hundred and Ten and Paise Fifty Two Only) approximate with up to date interest to Plaintiff Bank with future interest @ 12.50% per annum from **01-09-2019** compounded monthly including interest and penal interest from the date of application till the date of full and final realization. In this regard, the Hon'ble Court has ordered notice to you through this paper publication by way of substituted service; if you have any objections/ contentions you are requested to attend before the Hon'ble court at **10.30 a.m on 17-01-2022** either in person or through an Advocate with all your defenses and documents, failing which the matter will be decided exparte.

**Sd/-**
**By the order of the court**
**Sri D.K.V.V.S.Ashwani Kumar, Advocate,**
29-41-12, Opp to District Court, Visakhapatnam-20
**Mobile No. 90320 33945**

**Visakhapatnam,**
**Date: 30-12-2021**

# విజయభాను

## సంపాదకీయం

### మరింత చేయూత అవసరం

ప్రధాన కార్యనిర్వహణాధికారి(సీఈఓ)గా పరాగ్ అగర్వాల్ నియమితులైన దరిమిలా అంతర్జాతీయ కార్పొరేట్ నాయకులుగా రాణిస్తున్న భారత సంతతి వారి సంఖ్య 21కి చేరింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఐబీఎం, ఎడోబ్, నోకియా, మోటరోలా, మాస్టర్ కార్డ్, పెప్సీ, జిరాక్స్, నోవార్టిస్, షానెల్ వంటి బహుళజాతి సంస్థలకు భారతీయులే సారథులు. వారిలో సత్యా నాదెళ్ల, శంతను నారాయణ్, యెల్లిపెద్ది పద్మశ్రీ వారియర్ (చైనా అంకుర పరిశ్రమ నియో సీఈఓ), అశోక్ వేమూరి(జిరాక్స్) వంటి తెలుగువారు ఉన్నారు. అందుకే అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో ఆంగ్లానికి దీటుగా తెలుగు, హిందీ భాషలు వినిపిస్తుంటాయని ప్రతీతి. ప్రస్తుతం ఫార్చ్యూన్ 500 సంస్థల్లో 30శాతం, హైటెక్ కంపెనీల్లో పది శాతం భారతీయుల నేతృత్వంలో పనిచేస్తున్నాయి. వారితో పాటు నాసా శాస్త్రవేత్త స్వాతీ మోహన్, అంతర్జాతీయ ద్రవ్యనిధి(ఐఎంఎఫ్) సంస్థ తొలి మహిళా ప్రధాన ఆర్థికవేత్త గీతా గోపీనాథ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్యా స్వామినాథన్ తదితరులూ భారతీయుల ప్రతిభను దిగంతాలకు వ్యాపింపజేస్తున్నారు. భారతీయ వైద్యులు, ఇంజినీర్లు బ్రిటన్, అమెరికాలకు పెద్దయెత్తున వలసవెళ్ళడం మొదటి నుంచీ ఉన్నదే. కానీ, ఇప్పుడు భారతీయ సంపన్నులూ పాశ్చాత్య దేశాలకు వలసపోతున్నారు. విదేశాల్లో స్థిరపడిన ఉన్నత విద్యావంతులు మాతృభూమికి తిరిగివచ్చేది లేదంటున్నారు. మేధావలస దీర్ఘకాలంలో దేశానికి చేటుచేస్తుందన్నది యథార్థం.

గడచిన ఆరేళ్లలో తొమ్మిది లక్షల మంది భారతీయులు స్వదేశీ పాస్‌పోర్టును వదులుకున్నారని కేంద్ర ప్రభుత్వం గత నెలలో పార్లమెంటుకు నివేదించింది. వారిలో 40 శాతం అమెరికాలో స్థిరపడ్డారు. ఆస్ట్రేలియా, కెనడాలు ఆ తదుపరి గమ్యస్థానాలుగా నిలుస్తున్నాయి. 2020నాటి ఐరాస ప్రపంచ వలసల నివేదిక ప్రకారం ప్రస్తుతం 1.75 కోట్లమంది భారతీయులు విదేశాల్లో నివసిస్తున్నారు. 2019, 20 సంవత్సరాల్లో 12 వేల మందికి పైగా భారతీయ కోటీశ్వరులు విదేశాలకు వలసవెళ్ళారని అంచనా. వారిలో చాలామంది గోల్డెన్ వీసా సదుపాయాన్ని వినియోగించుకున్నారు. అమెరికా, గ్రీస్, స్పెయిన్, పోర్చుగల్, మాల్టా తదితర దేశాల్లో ఇళ్లు, స్థిరాస్తులు కొన్నవారికి లేదా వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టినవారికి ఆ వీసా మంజూరు చేస్తారు. ఆయా దేశాల్లో నివాస హక్కు, ఉత్తరోత్రా పౌరసత్వాలకు అది రాచబాట పరుస్తుంది. ఐరోపా సమాఖ్య(ఈయూ) సభ్యదేశాలైన పోర్చుగల్, స్పెయిన్, ఇటలీ దేశాల నుంచి గోల్డెన్ వీసా పొందినవారికి షెంజెన్ వీసా లభిస్తుంది. దానివల్ల వారు 26 దేశాల్లో స్వేచ్ఛగా రాకపోకలు సాగించవచ్చు. పోర్చుగల్, గ్రీస్ వీసాలు ఉన్నవారు ప్రపంచంలో 84 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. సాధారణంగా ఈ సదుపాయాలను సంపన్నులు మాత్రమే సద్వినియోగం చేసుకోగలరు. ఉన్నత విద్యావంతులు మాత్రం పాశ్చాత్య దేశాల్లో మంచి ఉద్యోగాలు లభిస్తాయని, ఆపైన అక్కడే స్థిరపడవచ్చనే తలంపుతో వలస వెళు న్నారు. ప్రస్తుతం 31.2 లక్షలమంది భారతీయ ఉన్నత విద్యావంతులు విదేశాల్లో పనిచేస్తున్నారని సంపన్న దేశాల సంఘం ఓఈసీడీ తెలిపింది. వారిలో చాలామంది కాలక్రమంలో సీఈఓలుగా ఎదుగుతారు. శాస్త్రవేత్తలుగా రాణిస్తారు. 1989-2000 మధ్యకాలంలో దిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ నుంచి పట్టభద్రులైన వారిలో 54 శాతం దాకా అమెరికాలో స్థిరపడ్డారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లోగడ వెల్లడించింది. అంతర్జాతీయ కంపెనీలకు భారతీయ ఐఐటీలు సాంకేతిక నిపుణులను, సీఈఓలనూ సరఫరా చేయడం ఇటీవల అధికమైంది. స్వదేశంలో సరైన అవకాశాలు దొరకడం లేదు కాబట్టి విదేశాలకు వెళ్ళి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనే తపన భారతీయుల్లో చిన్న వయసు నుంచే మొదలవుతోంది. అందువల్లే 1996-2015 మధ్య కాలంలో 10, 12వ తరగతుల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన వారిలో సగంమంది విదేశాల బాటపట్టారని ఒక అధ్యయనంలో వెలుగుచూసింది. విదేశాల్లోని ఉద్యోగావకాశాలను భారతీయ యువత అందిపుచ్చుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను చేపట్టాయి. వలసలను సులభతరం చేయడానికి మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీ ప్రభుత్వాలు పాస్‌పోర్టుల జారీ విధానాన్ని సరళీకరించాయి. అలా నైపుణ్యం కలిగినవారితోపాటు సాధారణ కార్మికులూ విదేశాలకు వెళ్ళి, తమ సంపాదనలో సింహభాగాలను మాతృభూమికి పంపుతున్నారు. వలసదారులు 2021లో భారతదేశానికి పంపిన మొత్తం 8,700 కోట్ల డాలర్ల(రూ.6.40 లక్షల కోట్లు)కు పైమాటే. ఉన్నత నైపుణ్యాలు కలిగిన ప్రతిభావంతుల వలస వల్ల దేశానికి లాభం కన్నా నష్టమే ఎక్కువ. దాన్ని గుర్తించిన కేంద్రం- స్వదేశంలో పరిశోధన వసతుల అభివృద్ధి, భారతీయ శాస్త్రవేత్తలకు ఆర్థిక సాయం, విదేశాల నుంచి తిరిగివచ్చే శాస్త్రజ్ఞులకు మంచి అవకాశాల కల్పన వంటివి ఆరంభించింది.

## పండుగలు సాంస్కృతిక వారధులుగా నిలుస్తాయి

### - హెచ్‌పిసిఎల్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు



గాజువాక :(విజయభాను న్యూస్): పండుగలు సాంస్కృతిక వారధులుగా నిలుస్తాయని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ విశాఖరిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజ్ అన్నారు. బుధవారం హెచ్ పిసిఎల్ లో నిర్వహించిన సంక్రాంతి వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం వైవిధ్యమైన సంస్కృతుల కలయికగా నిలుస్తుందన్నారు. విభిన్న సంస్కృతులు కలిగిన ప్రజలు ఎంతో సహృద్భావ వాతావరణంలో కలసి ఉండటం, శాంతిని కోరుకోవడం భారతీయుల తత్వమన్నారు. ప్రపంచంలో మరెక్కడా ఇన్ని వైవిధ్యమైన సంస్కృతులు మనకు దర్శనమివ్వవమన్నారు. భారతీయుల సాంస్కృతిక వారసత్వంగా పండుగలను నిలుస్తున్నాయన్నారు. ప్రతీ పండుగను ఉద్యోగులంతా కలసి జరుపుకోవడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా హెచ్ పిసిఎల్ హెచ్ఆర్ (జిఎం) కె.నగేష్ మాట్లాడుతూ హెచ్ పిసిఎల్ మినీ భారతావనిని తలపిస్తుందని, ఇక్కడ ఉద్యోగులంతా కలసిమెలసి కార్యక్రమాలను కలసి నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, మంచి వాతావరణాన్ని కలిగించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

## పెంచిన పాల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి - సిపిఎం

విశాఖపట్నం : (విజయభాను న్యూస్) : విశాఖ డెయిరీ అన్ని రకాల పాలపై లీటరుకు 2 రూపాయలు, మజ్జిగ ప్యాకెట్‌ను రూ.7 నుంచి రూ.8లకు, లీటరు పెరుగుపై రూ.5లకు పెంచి పాల వినియోగదారులపై మోయలేని భారం మోపింది. గత ఏడాది ఏప్రిల్ 3న పాల ధరలు పెంచిన డెయిరీ యాజమాన్యం ఏడాది తిరగక ముందే మరోసారి ధరలు పెంచడం శోచనీయం. పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.

ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో లక్షల మంది వినియోగించే విశాఖ డెయిరీ పాలపై ఒక్కసారిగా యాజమాన్యం ధర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒక్క రూపాయి పెంచితే కోట్లలోనే లాభాలు యాజమాన్యం ఖాతాలోకి వస్తాయి. ఇప్పటికే పప్పులు, ఉప్పులు, నూనెలు, కూరగాయలతో సహా ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదలతో సతమతమౌతున్న ప్రజలపై విశాఖ డెయిరీ పండగ సీజన్‌లో పాలధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుంది. పాడి రైతులకు అమూల్ లీటరుకు రూ.71 వరకు చెల్లిస్తుంది. కాని విశాఖ డెయిరీ పాడి రైతులకు ధరలు పెంచడంలేదు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలు, ప్రోత్సహకాలు ఇవ్వకుండా రైతుల డబ్బులతో కోట్లు రూపాయాలు లాభాలు ఆర్జిస్తోంది. డెయిరీ పేరుతో కోట్లు విలువ చేసే స్థలాలు, అపార్టుమెంట్లు వున్నాయి. లాభాల్లో ఉన్న డెయిరీ ప్రజలపై భారాన్ని మోపడం అన్యాయం.



విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సాలూవతో సత్కరించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం.

## సమకాలీనం

### 'అభ్యుదయ కిరణం - గురువు'

మనిషిని ఆదివాసి నుండి
అనంత లోకాలపై ఆధిపత్యానికి
సోపానాలు వేస్తూ
మానవ మేథోసంపత్తును
ఉన్నత శిఖరాలకు చేరుస్తున్న
ఒక వెలుగు కిరణం... గురువు
'విద్య ఒక తపస్సు
జీవితానికి అది... ఓ ఉషస్సు'
అన్న సూక్తిని నిజం చేస్తూ
అనుక్షణం శోధిస్తూ...
అనునిత్యం బోధిస్తూ...
విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి
శిష్యోన్నతే గురుదక్షిణగా భావించి
దిశ నిర్దేశనంలో దిక్సూచియైన
దైవ స్వరూపుడు
మా గురువర్యులు

...కవితా రచన
ఆర్.శంకర్

## పంచాంగం

మాసం : మార్గశిర; ఏకాదశి రా.8.21; కృత్తిక సా.6.24; ఉ.శే.వ.7.02వ — గురువారం 13-01-2022

a **మేషం** : అంతరంగిక సమస్యలకు పరిష్కార మార్గం కానవస్తుంది. ముఖ్యుల రాకలు పెరుగుతాయి. ఆటోమొబైల్, ట్రాన్సుపోర్టు, మెకానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

b **వృషభం** : బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగస్తులకు స్థానమార్పిడి, కొత్త బాధ్యతలు చేపట్టే ఆస్కారం ఉంది. రాజకీయ నాయకులు తరచు సభా సమావేశాలలో పాల్గొంటారు. బంధుమిత్రలతో పట్టింపులు ఎదుర్కొంటారు. ఉమ్మడి వ్యాపారం సౌమ్యంగా సాగుతుంది.

c **మిధునం** :మీ పాత సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురవుతారు. కష్ట సమయంలో సన్నిహితులకు అండగా నిలుస్తారు. సోదరులతో సత్సంబంధాలు నెలకొంటాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి.

d **కర్కాటకం** : కళాకారులకు రచయితలకు, పత్రికా రంగంలోని వారికి పురోభివృద్ధి కానరాగలదు. అలౌకిక విషయాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పవు. వస్త్ర, బంగారు, వెండి రంగాలలోని వారికి సంతృప్తి కానవస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది.

e **సింహం** : ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి చికాకులు తప్పవు. శ్రమాధిక్యత వల్ల అస్వస్థతకు లోనవుతారు. కళాకారులకు, రచయితలకు, పత్రికా రంగాలలోని వారికి అనుకూలమైన కాలం. ఉపాధ్యాయులకు ఒత్తిడి పెరుగుతుంది. స్థిరాస్తి అమ్మకం చేయాలనే మీ ఆలోచన మరికొంత కాలం వాయిదా వేయడం మంచిది.

f **కన్య** : నూతన దంపతులకు కొత్తకొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలకు సంబంధించిన వ్యవహారాలలో మెళకువ అవసరం. దైవ కార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. ప్రత్యర్థులతో రాజీ కుదురుతుంది. న్యాయవాదులు చికాకులు ఎదుర్కొంటారు. బ్యాంకింగ్ వ్యవహారాలలో మెళకువ అవసరం.

g **తుల** : కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో చికాకులు తప్పవు. ధనం నిల్వ చేయాలనే మీ ఆలోచన ఫలించదు. ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవ్వడంతోపాటు, ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ఆపద సమయంలో మిత్రులు అండగా నిలుస్తారు. శత్రువులు మిత్రులుగా మారుతారు.

h **వృశ్చికం** : స్త్రీలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించండి. బంధువుల రాక వల్ల మీ కార్యక్రమాల్లో అంతరాయం ఏర్పడుతుంది. వస్త్ర, బంగారు, వెండి వ్యాపారస్తులకు లాభదాయకంగా ఉంటుంది. మీరు చేసే కృషి వల్ల మీ ప్రతిభ వెలుగులోకి వచ్చి మంచి విజయం సాధిస్తారు. నిరుద్యోగులకు ఆశాజనకం.

i **ధనుస్సు** : చిన్నతరహా పరిశ్రమలలోని వారికి వృత్తులలోని వారికి సంతృప్తి కానవస్తుంది. మధ్యవర్తిత్వం వహించుటవల్ల మాటపడతారు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. భాగస్వాముల మధ్య మనస్పర్థలు తలెత్తినా సమసిపోగలవు. కమ్యూనికేషన్స్, ఏజెన్సీ రంగాలలో వారికి సంతృప్తి కానవస్తుంది.

j **మకరం** :పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి మార్పులే అనుకూలిస్తాయి. ప్రేమికులు ప్రతి విషయంలోనూ మితంగా వ్యవహరించడం క్షేమదాయకం. కోర్టు వ్యవహారాలు వాయిదాపడటం మంచిది. రాజకీయాలలోని వారు ప్రత్యర్థులు పెరుగుతున్నారని గమనించండి. నిర్మాణ పథకాలలో చురుకుగా పాల్గొంటారు.

k **కుంభం** : ప్రింటింగ్ రంగాల వారికి శ్రమించిన కొలదీ ఆదాయం అన్నట్లుగా ఉంటుంది. ప్రయాణాల్లోను, వాహనం నడుపుతున్నపుడు మెళకువ వహించండి. ఇంటా బయటా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటారు. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. మీ సంతానం వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది.

L **మీనం** : మీరు తలపెట్టిన పనిలో ప్రోత్సాహం లభిస్తుంది. పత్రికా రంగంలో వారికి పురోభివృద్ధి కానవస్తుంది. సోదరీ, సోదరుల మధ్య అవగాహన కుదరదు. స్త్రీలకు తల, కళ్లు, నరాలకు సంబంధించిన చికాకులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ప్రశంసలు అందుతాయి. మీ శ్రీమతి ఇచ్చిన సలహా పాటించడం మంచిది.

# ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తరద్వార దర్శనం చేస్తే కలిగే పుణ్యఫలం...



అనంతమైన పుణ్యఫలం అని చెప్పుకోవాలి. భారతీయులు కాంతిని ఆరాధించేటటువంటి వారు. ప్రాఙ్ముఖంగా ప్రయాణించేటటువంటి వారు. దేహంలో ఎప్పుడూ కూడా ఎడమ భాగాన్ని కుడి భాగం నియంత్రిస్తూ ఉంటుంది. వామ భాగం స్త్రీ సంబంధితమైనటువంటి భాగం. ప్రేమ, పారమార్థిక దృష్టి, లౌకిక సుఖములు, ఆనందములు ఇవన్నీ కూడా ఉత్తర దిక్భాగంలో ఉంటాయి. వీటన్నింటినీ నియంత్రించేది ఎడమ భాగం. అలాగే మన దృష్టి కూడా నిరంతరం ఎడమ వైపుకే ప్రసరిస్తూ ఉంటుంది. ఉత్తరం దిక్కుకు ధనము, సంపద వంటి వాటికి ప్రాముఖ్యత ఉంది. అన్నింటికంటే మించి ఈ విశాల విశ్వమంతా కూడా తన చుట్టూ తానూ తిరుగుతూ సూర్యుడి చుట్టూ తిరుగుతుంది అనుకుంటే ఈ విశ్వంలో ఉండే అంతర్భాగము అంటారు దానిని అది దీనికి వ్యతిరేకంగా తిరుగుతూ ఉంటుంది. ఈ విశ్వము దక్షిణం వైపునుంచి ఉత్తరం వైపుకు తిరుగుతూండగా అందులోని అంతర్భాగం ఉత్తరం వైపునుంచి దక్షిణానికి తిరుగుతుంది. "ప్రాగ్ ఆరభ్య దక్షిణేణ వర్తనం" మన హిందూ ధర్మంలో అందుకోసమే ఆలయానికి వెళ్తే ప్రదక్షిణ చేయాలి - ప్రాగ్ ఆరభ్య దక్షిణేన వర్తనం. ఉత్తరంగా, ఈశాన్యంగా, తూర్పుగా, ఆగ్నేయం, దక్షిణం ఇలా ప్రదక్షిణ చేస్తూ ఉంటాం. కనుక ఈ రెండింటి మధ్య ఉండే వైరుధ్యం వల్ల కలిగిన ఆకర్షణ శక్తి చేత మనం ఈ భూమిమీద అంటిపెట్టుకొని ఉన్నాం దానికే భూమ్యాకర్షణ శక్తి అని పేరు.?? ??ఈరోజున ఉత్తర దిగ్భాగ మార్గాన్ని అనుసరించి ఇంక రెండు మూడు రోజులలో సూర్యనారాయణ మూర్తి ఉత్తర దిగ్భాగంలో ప్రయాణం చేస్తూంటాడు. ఈరోజున మనం ఉత్తర దిగ్భాగంతో ప్రయాణం ప్రారంభం చేసినట్లయితే తప్పకుండా కైవల్యం లభిస్తుంది. ఈ భూమితో ఉండే ఆకర్షణ సంబంధిత సంబంధాలన్నీ కూడా తొలగిపోయి ఆ శ్రీమన్నారాయణ మూర్తిని చేరుకుంటాము. భవ బంధనాలన్నీ కూడా తొలగిపోతాయి. అనేటటువంటి రహస్యాన్ని కనుగొన్న ప్రాచీనులు ఈ అంశాలన్నీ కూడా శాస్త్రోక్తంగా చెప్తే అందరికీ అర్థం అవుతాయో లేదో అనే ఉద్దేశ్యంతో కథలను జోడించి విభీషణ శరణాగతి కథ, వైకుంఠ ఏకాదశి కథ, ముప్పది మూడు కోట్ల దేవతలతో ఆ స్వామి ఈనాడు మనకు దర్శనమిస్తాడు. మూడు కోట్లతో రంగధాముని దర్శనమిస్తాడు. ఇలా చెప్పి ఆలయాలవైపు మనల్ని మరల్చారు. స్వామి దర్శనం చేసుకోండి అంటూ అనుజ్ఞనిచ్చారు. మన ప్రయత్నం కాకుండా గురువుతో ప్రయత్నం కావాలి. స్వప్రయత్నం కూడదు అంటుంది ధర్మము. కాబట్టి నారాయణుడే అటువంటి మనలో జ్ఞానమును ప్రేరేపించు వాడు. ఆయన ప్రపన్నుడు. అడిగిన వాళ్ళందరికీ కూడా ఆశ్రయం ఇచ్చే ప్రపన్నుడు. ఎవరిని రక్షించాలా? అని సంసిద్ధుడై ఉంటాడుట. కాబట్టి ఉత్తర ద్వార దిశగా మనం ప్రయాణం చేస్తే తప్పకుండా కోరిన కోరికలు నేరవేరుతాయి. అన్నింటికంటే కోరవలసినది ఏమున్నది? - ఈ లోకంతో భవ బంధనాలనుంచి విముక్తి. మోక్షము అంటే "ముచిల్ మోక్షణే" అని అర్థం. బంధనాలనుంచి ముక్తిని పొందడము, విముక్తిని కలిగించుకోవడము అని అర్థం. అందుకే ఉత్తర దిశ ఇంత ప్రాముఖ్యం కలది,ఇంతగావిశేషతఈపండుగకు ఉన్నది.

# ఘనంగా వివేకానంద జయంతి





అరకులోయ (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో బుధవారం వివేకానంద స్వామి జయంతిఘనంగా నిర్వహించరు సందర్భంగా మాజీఎమ్మెల్సీ టిడి జనార్ధన్గారితో కలిసి నివాళులు అర్పించిన అరకు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సివేరి దొన్ను దొర.

# ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం

యానాం (విజయభాను న్యూస్) : స్థానిక ఎస్.ఆర్.కె గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్.ఎస్.ఎస్. రీజనల్ కో ఆర్డినేటర్ చింతపల్లి కృష్ణ సుధాకర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత భుజస్కందాలపై ఉందని, వివేకానం దుని బోధనలు యువత భవిష్యత్తుకు బంగారు బాట అని తెలిపారు. విశిష్ట అతిథి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె. వి. వి. సత్య నారాయణ మాట్లాడుతూ యువత ఆత్మ విశ్వాసం, అంకితభావం , క్రమశిక్షణ, సేవా దృక్పథం వంటి లక్షణాలను కలిగి ఉన్నప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన వారుగా తయారు కాగలరని తెలిపారు. కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ డి. శాంతి కుమార్ మాట్లాడుతూ యువత సాధించే లక్ష్యం పట్ల స్పష్టత, ఏకాగ్రత, అంకితభావం ఉన్నప్పుడే విజయ శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. కార్యక్రమ నిర్వాహకుడు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ టి.వెంకటస్వామి మాట్లాడుతూ యువత మానవసేవయే మాధవసేవ నినాదంతో దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర నిర్వహించాలని, వ్యక్తిత్వ వికాసంలో సామాజిక సేవా దృక్పథం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ డి. శాంతి కుమార్ మాట్లాడుతూ యువత సాధించే లక్ష్యం పట్ల స్పష్టత, ఏకాగ్రత, అంకితభావం ఉన్నప్పుడే విజయ శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ఈ కార్య క్రమంలో మ్యాథ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. హెచ్. కె. ఎస్. ప్రభాకర్, ఐ.క్యూ. ఏ.సీ. కోఆర్డినేటర్ తోట ప్రసాద్ రావు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



గాజువాక : (విజయభాను న్యూస్): పెదగంట్యాడ ప్రాథమిక పాఠశాలలో కల్చర్ ఫౌండేషన్ అధినేత, గంగవరం బీజేపీ మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆదర్వర్యంలో బుధవారం స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని మాట్లాడుతూ 1893వ సం.లో అమెరికా చికాగోలో జరిగిన మొదటి ప్రపంచ మత సమ్మేళనానికి భారతదేశ హిందూమతం తరపున ప్రాతినిధ్యం వహించారని అన్నారు. ఆయన ప్రసంగం మైడియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్ ఆఫ్ అమెరికా అని ప్రారంబించారని దానితో అమెరికా ప్రజలంతా ఆకర్షితులై ఆయనకు చాలామంది శిష్యులయ్యారని అన్నారు. హిందూ ధర్మం పరిరక్షణకు ఎంతగానో కృషిచేసారని,ఆయన రామకృష్ణ పరమహంస శిష్యులని ,రామకృష్ణ మఠం స్థాపించారని అన్నారు. ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని,ఆయన ఆశయాలకు అనుగుణంగా నేటి యువత కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాడిరైతుల సంక్షేమం కోసం హెరిటేజ్ కృషి మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పాడిరైతుల సంక్షేమం కోసం హెరిటేజ్ డెయిరీ కృషి చేస్తుందని డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. బుధవారం యల మంచిలి మండలం పురుషోత్త పురం గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్నా 40 మంది పాడి రైతులకు సంక్రాంతి బోనస్ నాలుగు లక్షలు 35 వేల రూపాయలు హెరిటేజ్ మేనేజర్ కూండ్రపు శేషు , వైస్ ఎంపీపీ ఆర్ శేషు చేతుల మీదగా కుర్చీలు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీకి పాలు పోస్తున్నా పాడి రైతులకు యాక్సిడెంట్లో మరణించినట్లయితే రెండు లక్షలు సహజంగా మరణించినట్లయితే 50 వేల రూపాయలు కుటుంబం నామినీకి అందజేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో...

పాల సంఘ అధ్యక్షుడు బంధం శ్రీను రైతులు వెంకటరమణ , కన్నతల్లి , తాత బ్బాయి, రాజుబాబు, శ్యామల మొదలైన రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారతదేశ ఔనత్యాన్ని చాటిన ఆదర్శమూర్తి స్వామి వివేకానంద

## రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి, ఆదర్శ మూర్తి స్వామి వివేకానంద అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. భీమిలి నియోజకవర్గం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తుపాకుల సంతోష్ రాజా, దౌలపల్లి హరీష్ ఆధ్వ ర్యంలో జరిగిన స్వామి వివేకానంద 158వ జయంతి సందర్భంగా భీమిలి ఎంపిడిఓ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అద్యక్షుడు గంటా నూకరాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శ ప్రాయుడని, భారతదేశం ఔనత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడంలో ప్రముకపాత్ర పోషించారని అన్నారు. దేశానికి విశిష్టమైన సేవలందించినందుకు గాను స్వామి వివేకానంద జయంతి అయిన జనవరి 12 ని యువజన దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటారని గంటా నూకరాజు అన్నారు. యువత అంతా స్వామి వివేకానంద సూచించిన మార్గంలో నడ వాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవ కుమార్, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, కంచెర్ల కామేష్, దాసరి వెంకటేష్, వియ్యపు పోతురాజు, రమణ, లోకేష్ ఫౌండేషన్ సభ్యులు హరీష్ రెడ్డి, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న సత్యదేవుని హుండీలు లెక్కింపు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో శ్రీ స్వామివారి దేవస్థానం హుండీలను సిబ్బంది తో మాస్కులు,గ్లౌజులు,శానిటైజర్స్ ను వినియోగించి బౌదిక దూరం పాటించుచూ ది.21-01-2022 వ తేదీన ఉదయం గం.7-30 ని.లకు తెరచుటకు సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు, గ్రామస్థులకు తెలియజేయడమైనది.

# గొలుగొండ జెడ్పీటీసి గిరిబాబుకు పితృవియోగం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండల జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు తండ్రి ఆదినారాయణ బుధవారం ఉదయం మృతి చెందారు. బుధవారం అనారోగ్యానికి గురి కావడంతో చికిత్స నిమిత్తం వైజాగ్ ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మార్గ మధ్యలో మృతి చెందారు.



ఆదినారాయణ

# టీడీపీ ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడిగా రామ కృష్ణంరాజు



కొయ్యూరు (విజయభాను న్యూస్): తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఎస్టీ సెల్ ఉపాధ్య క్షుడిగా గోమంగి రామ కృష్ణంరాజును నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామ కృష్ణంరాజు మాట్లాడుతూ డౌనూరు సర్పంచ్గా, టీడీపీ నాయకునిగా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రమిస్తు న్నందున తనకు ఈ పదవి దక్కిం దన్నారు.

# యువత సామాజిక చైతన్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి

గాజువాక ( విజయభాను న్యూస్): యువత సామాజిక చైతన్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, వ్యక్తిత్వ వికాసానికి కృషి చెయ్యాలని జాతీలు సేవా పతకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్ . భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం లోని సెయింట్ అన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆద్వర్యం లో బుధవారం నిర్వచించిన జాతీయ యువజన దినోత్సవంలో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ - ఈ దేశ ఆశ శ్వాస యువతరమేనని, వారి ఆరోగ్యకరమే దేశ భాగ్యం మని అన్నారు. యువత నైపుణ్యాల పెంపుదల పై నాయకత్వ శిక్షణ పై, విలువలతో కూడిన విద్యపై దృష్టి పెట్టాలని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవాపథకం యూనిట్ -2 అధికారిని వై. అనసూయదేవి మాట్లాడుతూ వివేకానంద చరిత్ర పై, ఆయన చెప్పిన సూక్తులపై ప్రసంగించారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం గల వంద మంది యువకులను ఇస్తే, ఈ దీశ రూపు రేఖలను మారుస్తానని స్వామి వివేకానంద అన్నారని, యువత పై ఆయనకు అంతటి నమ్మకం ఉందని అన్నారు. కళాశాల సమావేశంలో వలంటీర్లు సెక్ పర్విన్, సోనాలి, పుష్ప తదితరులు స్వామి వివేకానంద పై మాట్లాడారు. అనంతరం స్వామి వివేకానంద సూక్తుల పోటీ లో పాల్గొన్న వారందరికీ భాగ్యలక్ష్మి బహుముతున్నా అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేను అభినందించారు.

# సీపీఐ విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలంలో ఏఎల్పురంలో సిపిఐ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ చేపట్టారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల పక్షాన ఎర్ర జెండా నిలబడి పోరాడుతుందని సిపిఐ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, జి.సత్యనారాయణ, మేకా భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రుత్తల రమణమ్మకు నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి అయ్యన్న



నివాళ్లు అర్పిస్తున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు


మాకవరపాలెం (విజయభాను న్యూస్) : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉద్యమ నేత రుత్తల యర్రాపాత్రుడు సతీమణి, పైడిపాల ఎంపిటిసి రుత్తల రమణమ్మకు బుధవారం పలువురు ఘన నివాళ్లు అర్పించారు. మాకవరపాలెంలో ఏర్పాటు చేసిన రమణమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ రమణమ్మ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. అలాగే నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ రమణమ్మ చిత్రపటానికి నివాళ్లు అర్పించి యర్రాపాత్రుడును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకానందుడి మార్గం ఆదర్శనీయం



గాజువాక : (విజయభాను న్యూస్): యాత శెట్టిబలిజ గౌడ ఈడిగ శ్రీశైన పారిశ్రామిక ప్రాంత సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు కడవల ఈశ్వరరావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 159 వ దినోత్సవం సందర్బంగా మహిళలకు పిల్లలకు ఆటల పోటీలను పెట్టి విజేతలకు బహుమతులు బహుకరించారు బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర రాష్ట్ర యాత వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్వామి వివేకా నంద మన భారతదేశం యొక్క గొప్పతనాన్ని వివిధ దేశాలలో చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి మన భగవద్గీత ఒక పరమార్ధాన్ని తెలియజేసిన వ్యక్తి అని అన్నారు. యువకు లను ఉత్తేజం నింపిన వ్యక్తే ఆయన ఒక న్యాయవాది ఆయన రచనలు ప్రతి ఒక్క వ్యక్తి లోనే ఆలోచనలను రేకెత్తించే విధంగా మంచి మార్గంలో నడిచే విధంగా ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానంద రచనలు చదవాలని అన్నారు. ప్రతి వ్యక్తి వారి ఆశయ సాధన కు కృషి చెయ్యాలని అన్నారు. స్వామి వివేకానంద చికాగో లో ఇచ్చిన ఉపన్యాసంలో మాట్లాడినప్పుడు హిందూయిజం కోసం చెప్పిన మాటలు విని వేరే దేశస్తులు కూడా మన హిందూయిజం ఆకర్షితులై మతం మార్పిడి తీసుకున్నారని,అంత గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద 159 వ జన్మదిన వేడుకలు నిర్వహించిన సంఘ సభ్యులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో దుంగ దేవన్ రాజు కడవల నాయుడు గెద్దాడ అప్పలరాజు వినోద్ ,విజయ్, శ్రీను, వెంకటరమణ, దుర్గ, వేణు, భాగ్యలక్ష్మి మహిళలు యువకులు గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు.

# పప్పుశెట్టిపాలెంలో రంగురాళ్ల తవ్వకాలు



క్వారీని పరిశీలిస్తున్న ఎస్సై ధనుంజయనాయుడు

గొలుగొండ (విజయభాను న్యూస్): గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెంలో రంగురాళ్ల క్వారీ బయటపడింది. గ్రామ సమీపంలో జిరాయితీ భూమిల్లో రంగురాళ్లు ఉన్నట్లు గుర్తించిన తవ్వకందారులు బుధవారం తెల్లవారుజామున తవ్వకాలకు పూనుకున్నారు. విషయం తెలుసుకున్న గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తన సిబ్బందితో దాడి నిర్వహించి ఇద్దర్ని అదుపులో తీసుకున్నారు. క్వారీలో తవ్వకాలు జరగకుండా జేసిబితో క్వారీ ప్రాంతాలు మూసివేయించి అక్కడ సిమెంట్ కాంక్రీట్ ఏర్పాటు చేశారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం

## ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం






విశాఖపట్నం (విజయభాను న్యూస్): రామకృష్ణ మిషన్ ఆశ్రమ, విశాఖపట్నం వారు స్వామి వివేకానంద పుట్టిన రోజు (జనవరి 12వ తేదీ) సందర్భంగా జాతీయ యువజన దినోత్సవంను జరుపబడింది మరియు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సాంస్కృతి మంత్రిత్వ శాఖ వారి యొక్క సలహా మేరకు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ గా నిర్వ్యహించబడినది. ఈ సభకు సుమారు 300 నుండి 400 మండి విద్యార్థిని విద్యార్థులు కోవిడ్ -19 కు కావల్సిన జాగర్తలతో హాజరు అయ్యారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ ప్రాంగణంలో భాహిరంగ సభ (గ%శీ%. 09.30 ని) ప్రారంబించబడింది. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించేలాపాటలు,దైవభక్తి గీతాలు మరియుసాంస్కృతి కార్యక్రమములు నిర్వహించబడినది. కేంద్ర ప్రభుత్వం సంస్కృతి మంత్రిత్వ శాఖ వారిఆజాదీ కా అమృత్ మహోత్సవ్వీడియో ప్రదర్శింపబడింది ఈ సభకు విచ్చేసిన అతిధులతో జ్యోతి ప్రజ్వలనం చేసిన తరువాత సభ ప్రారంబింప బడినది. స్వామి ఆత్మవిదానంద మహారాజ్, సెక్రెటరీ రామకృష్ణ మిషన్ ఆశ్రమ, స్వాగత ఉపన్యాసం లో విచ్చేసిన అతిధులకు, విద్యార్థిని, విద్యార్థులు మరియు మిగతా వారికి స్వాగతం పలికినారు. స్వామిజీమాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ భారతదేశం గురించి తెలుసుకోవాలంటే స్వామి వివేకానంద పుస్తకాలు చదవమని చెప్పడం జరిగింది. స్వామి వివేకానంద యొక్క పిలుపు సర్వం కల్విధం బ్రహ్మ అనే విషయం గురించి స్వామీజీ విపులంగా తమ యొక్క ఉపన్యాసం లో చెప్పడం జరిగింది . ఆర్.సింధు కుమార్ విద్యార్థి స్వదేశీ మ%శీ%త్రాన్ని తెలుగులో చదివి సభకు విచ్చేసిన అందరితో చెప్పించడం జరిగింది. ముఖ్యఅతిధి ప్రొఫెసర్ ఏ. ప్రసన్నకుమార్ , మాజీ రెక్టర్, ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు అధ్యకులు విధాన ఆద్యయనాల కేంద్రం, ఆంధ్రవిశ్వవిద్యాలయం విశాఖపట్నం మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నన్ను అతిదిగా పిలిచినందుకు నేను చాలా సంతోసిస్తున్నాను జనవరి 12 నేషనల్ యూత్ డే గా అంటే ఇది కేవలం ఫ్యూచర్ ఒఫ్ ఇండియా ఫర్ యూత్ అని చెప్పవచ్చు అని అన్నారు . స్వామి వివేకానంద యువతి యువకుల మరియు స్త్రీల ఎడ్యుకేషన్ గురించి ఎక్కువగా ప్రోత్సహించేవారు. భారతదేశం యొక్క భవిష్యత్తు ఉన్నంగా ఉండాలి అని ఆశించేవారు. స్వామీజీ ప్రతి విషయం లోనూ చాలా హాస్యం ప్రతిస్పందించేవారు అని మాట్లాడారు. డి వి ఎస్ రాజు (రమేశ్ )ఫౌండేర్, మినెర్వ విద్యాసంస్థలు, మాట్లాడుతూ స్వామి వివేకానంద ఏ విదంగా సమాజ ఉద్దరణ జరగాలి అంటే దీనికి ప్రత్యేకంగ యువత లో ప్రేరణ జరగాలి, వ్యక్తి నిర్మాణానికి విద్య కావాలి అదే స్త్రీలకు విద్యవస్తే సమాజం భాగుపడుతుంది అని చెప్పారు . మతం గురించి మాట్లాడుతూ మతం వలన మారణహోమం సృస్టించడం కాదు, మతం అంటే మనిషిని పశుత్వం నుండి మనిషత్వానికి మార్చాలి ,మనిషత్వానినుండి దివ్యత్వానికి మార్చాలి అని చెప్పారు. యువత కి సలహా ఇస్తూ జీవితాన్ని అర్థం చేసుకోవాలి అంటే స్వామి వివేకానంద పుస్తకాలు చదవాలని చెప్పారు.

విచ్చేసిన గౌరవ అతిధి ప్రొఫెసర్ జి ఎస్ ఎన్ రాజు , వైస్ చాన్సలర్ , సెంటురియాన్ యూనివర్సిటీ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశపు నాయకుడుగా అభివర్ణిచారు. ఆయన ఎప్పుడు సత్యాన్నే ప్రోత్సహించారు. మరియు సత్యమే శాశ్వతం అని చెప్పారు స్వామి సూక్తిలు గురించి చెపుతూ బలమే జీవనము బలహీనతే మరణము అని చెప్పడం జరిగింది. యువతకు స్వామి వివేకానంద యొక్క స్పూర్తి ఆదర్శంగా ఉండాలి అని చెప్పారు. బి.న్మిష్ వర్మ , వరల్డ్ కరాటే చాంపియన్ మాట్లాడుతూ నేను స్వామి వివేకానంద స్పూర్తి వల్లనే ప్రభావితం అయ్యాను అన్నారు. నేను గంట కనకరాజు మాస్టర్ ద్వారా కరాటే నేర్చుకున్నాను. మార్షల్ ఆర్ట్స్ లో మంచి ప్రావీణ్యం సంపాదించను. ఎన్నో విజయాలు సాదించి భారతదేశానికి గర్వకారణంగా నిలిచాను . తన యొక్క విజయాలను యువతకు స్పూర్తినిచ్చేవిదంగా చెప్పడం జరిగింది యువత తమ యొక్క శక్తి భయటకు తీసుకు వచ్చి పైకి రావాలని కోరుకున్నారు. ఎమ్.సత్యనారాయణ రాజు, సిఎండి, ఎస్ ఆర్ ఇన్ఫ్రాప్రాజెక్ట్స్ మాట్లాడతు యువత ఆరోగ్యం ఉండాలి అంటే శరీరంఆరోగ్యంగా ఉండాలి. మనస్సు ఆనందం గా ఉండాలి ఆద్యాత్మకత, ఆర్ధికంగా అభిరుద్ధి మరియు సామాజికంగా నలుగురుతో స్నేహపూర్వకంగా ఉండాలి.చివరిగా విచ్చేసిన అతిధులకు, సభకు హాజరుఅయిన అందరికీ మరియు విద్యార్థుని, విద్యార్థులకు స్వామి దివ్యబోధనందజీ మహారాజ్ ధన్య వాదములు మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రత్యక్షం గాను మరియు పరోక్షంగా సహకరించిన వారి అందరికీ ధన్యవాదములు తెలిపినారు.కార్యక్రమము అనంతరము భోజన ప్రసాద వితరణ జరపబడింది.

# జివియంసి 2వ వార్డు ఆదర్శనగర్ సచివాలయంలో స్థానిక సమస్యలపై ప్రజలతో సమావేశం



భీమునిపట్నం (విజయభాను న్యూస్): జీవిఎంసి 2వ వార్డు ఇంచార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయల వారీగా ఈ బి సి నేస్తం పథకం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పిస్తూ అలానే గ్రామ అభివృద్ధి ,స్థానిక సమస్యలు మరియు పలు అంశాలపై ప్రజల యొక్క అభిప్రాయాలు, సూచనలు తీసుకొని వార్డుల్లో జరగవలసిన కార్యక్రమాలపై మాట్లాడారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి ,చిప్పాడ వెంకటేష్ ,శిల్లా వంశీ రెడ్డి ,పీతల వెంకటప్పరావు, పట్నాల రాము, చిల్ల సూర్యనారాయణ ,సరగడ నాగిరెడ్డి, జగన్నాధ యల్లజి ,వాసుపిల్లి నరేంద్ర ,కిల్లడ నాని రెడ్డి ,చెట్ల నర్సీ ,జీరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యన్నదాన పథకానికి

## రూ.2,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్): తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ కు చెందిన జి.కృష్ణవేణి రూ.2,00,000/- విరాళమును దేవస్థానం పిఆరో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో మే 21వ తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా దాతలను పిఆర్వో కొండలరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంటా.విష్ణు పాల్గొన్నారు.

# వాజిర్‌ఎక్స్ భాగస్వామ్యంతో

## గురుకుల కంగ్రీ ఉచిత ద్విభాషా బ్లాక్‌చెయిన్ కోర్సు ప్రారంభం

విశాఖపట్నం : హరిద్వార్లో ఉన్న గురుకుల కాంగ్రి (యూని వర్శిటీగా పరిగణించబడింది) లో బ్లాక్ చెయిన్ టెక్నాలజీలో ఉచిత కోర్సును అందిస్తున్నట్టు గురుకుల కాంగ్రి రిజిస్ట్రార్ సునీల్ కుమార్, వాజిర్ ఎక్స్ హెడ్ నిశ్చల్ శెట్టి చెప్పారు. ఈ మేరకు దేశపు అతి పెద్ద క్రిప్టో ఎక్స్చేంజ్ అయిన వాజిర్ ఎక్స్ తో భాగస్వామ్యం చేసుకున్నామన్నారు. జనవరి 3న ప్రారంభించిన ఈ కోర్సు కి పది వేల మంది ఇప్పటికే ఈ కోర్సు కోసం నమోదు చేసుకున్నారు. గురుకుల కంగ్రి ద్వారా కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ అందించబడుతుందన్నారు. ఇది భారత విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ కింద ఉన్న ఒక డీమ్డ్ విశ్వవిద్యాలయం అని చెప్పారు.

# ప్రజలందరూ కూడా కోవిడ్ నిబంధనలను కఠినంగా పాటించాలి



భీమునిపట్నం (విజయభాను న్యూస్): కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భీమునిపట్నం లో మంత్రిముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దిద్దే సిద్ధార్థ కుమార్ వైద్యులు పారామెడికల్ సిబ్బంది తో కోవిడ్ 3%తీఎ% వేవ్ ను దృష్టిలో పెట్టుకొని భీమునిపట్నం పరిసర ప్రజలకు కోవిడ్ సోకకుండా ముందుజాగ్రత్తలు చేపట్టడంతో పాటు అవసరమైన కోవిడ్ పరీక్షలు మరియు మందులు తగిన వైద్య సదుపాయాలు మరియు వాక్సినేషన్ కొరకు త్వరితగతిన అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. వైద్య సహాయం అందించటంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా జరగకుండా ముందు జాగ్రత్తగా సిద్ధపడి ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రజలందరూ కూడా కొవిడ నిబంధనలను కఠినంగా పాటిస్తూ ఎటువంటి భయాందోళనకు గురి కావద్దని సూచించారు. కోవిడ్ థర్డ్ వేవ్ ఎదుర్కోవడానికి వైద్యులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతను, సామాజిక దూరమును పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధార్థ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను ఎటువంటి ఇన్ఫెక్షన్ సోకకుండా అందిస్తున్నామని దీనికి గానూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డిసెంబర్ నెలలో కూడా జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని వైద్యులు వైద్య సిబ్బంది మరియు ప్రజల అందరి సహకారంతో మరింత మెరుగైన వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. ముఖ్యంగా స్థానిక మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన భవనం ప్రారంభోత్సవానికి పనులు శరవేగంగా జరుగుతున్నాయి అని త్వరలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి మరిన్ని వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.

# కరోనా మూడవ దశ విజృంభిస్తున్న తరుణంలో పంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సర్పంచ్ ఉషారాణి






పాడేరు (విజయభాను న్యూస్): కరోనా మహమ్మారి మూడవదశ విజృంభిస్తున్న తరుణంలో మేజర్ పంచాయితీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరిగా మాస్కులు ధరించి బయటికి రావాలని మేజర్ పంచాయితీ సర్పంచ్ ఉషారాణి తెలిపారు. పంచాయితీలో గుడివాడ ,లోచలి పుట్టు ,చకెలిపేట,పురవీధులలో పలు కరోన కేసులు నమోదు అవడంతో అప్రమత్తమైన పంచాయతీ అధికారులు శానిటేషన్ కార్యక్రమం చేయాలని సర్పంచ్ ఉషా రాణి పంచాయతీ ఈఓ అప్పల శివరామును ఆదేశించారు. దీంతో పంచాయతీ పురవీధులలో శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కరోన మహమ్మారిని ఎదుర్కొనేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరిగా మా స్కులు ధరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్బారావు ,ఉప సర్పంచ్ రామునాయుడు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన సదుపాయం కల్పించండి







అనంతగిరి (విజయభాను న్యూస్): అనంతగిరి మండలం... చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట జీలుగలపాడు నుండి రొంపలీ పంచాయతీ పసిని మర్రివలస గ్రామాలకు వెళ్లే రోడ్డు గోస్తని నది ఉధృతంగా ప్రవహించి కొట్టుకు పోవడంతో గిరిజన ప్రజలు పడుతున్న కష్టాలు మరోవైపు ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆందోళన చేయడం జరిగింది. ఈసందర్భంగా మాజీ ఎంపిటిసి, డీకే పర్తి సర్పంచ్ మాట్లాడుతూ చిలకలగెడ్డ పంచాయతీ జీలుగలపాడు నుండి పసిని మర్రివలస మీదుగా రొంపల్లి వరకు రోడ్డు నిర్మించాలని అనంతగిరి మండలం పరిధిలో చిలకలగెడ్డ. రొంపలీ పంచాయతీ గ్రామాలు విజయనగరం జిల్లా డి. కె. పర్తి.పంచాయతీ గ్రామాలకు సంబంధించిన ప్రజలకు నిత్యావసరం సరుకులు తెచ్చుకోవడానికిపండించిన పంటలు అమ్ముకోవడానికి వెళ్లాలంటే గోస్తనీ నది దాటవలసిందే. ప్రజలు తీవ్ర అంతరాయలకు గురి అవుతున్నారు. పడవలు లేనిదే ప్రయాణం సాగడం లేదు ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులు తక్షణమే నిధులు మంజూరు చేసి వంతెన సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది.

అదే సమయానికి ట్రైబల్ వెల్ఫేర్ యస్, ఈ, శ్రీనివాస్, ఏఈ అప్పలనాయుడు, అక్కడికి చేరుకొని బ్రిడ్జి నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయని2.5 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పిలుస్తామని ఆయన తెలిపారు అలాగే కాశీపట్నం పంచాయతీ సారావాని పాలెం.బ్రిడ్జి నిర్మాణాలకు 2.2కోట్లతోఅలాగే భీంపోలు పంచాయతీ రామచంద్రపురం గో స్తనీ నదిపా బ్రిడ్జి నిర్మాణానికి 3.కోట్లతోటెండర్లు పిలుస్తామని ఆయన అన్నారు.

# 58వ వార్డులో బోరు బావి ప్రారంభం



ములగాడ : ( విజయ భాను న్యూస్ : 58 వ వార్డ్ ములగాడ గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు జీవీఎంసీ నిధులతో ప్రజల అవసరార్థం వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ చైర్మన్ గులిగిందాల లావణ్య బోర్ వెల్ ను బుధవారం ప్రారంబించారు. 58వ వార్డ్ అభిరుద్ధికి సంపూర్ణ సహకారాలు అందిస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డికి , పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ మల్ల విజయప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ అధ్యక్షులు గులిగిందాల కృష్ణ, ఏఈ కనకారావు, వేణుగోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, పెద్దాడ రమణ, శ్రీనివాస్ రాజు, అప్పలస్వామి, ఎదురు రాజు, శ్రీరామ్ మూర్తి, జగన్నాధం, రాంబాబు, కన్నబాబు, సామ్యూల్, కోట కృష్ణ, జగన్, మహిళలు పాల్గొన్నారు.

# కేడిపేట పశువైద్యాధికారిగా శిరీషా బాధ్యతలు



గొలుగొండ (విజయభాను న్యూస్): కేడీపేట పశువైద్యాధికారిగా జివిఎం.శిరీషా బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో కోటవురట్ల మండలం తంగేడు నుండి బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన డాక్టర్ రుత్తల ప్రతాప్‌కుమార్ తంగేడు బదిలీపై వెళ్ళారు.

ఈ సందర్భంగా శిరీషా మాట్లాడుతూ పాడిరైతులకు వైద్యసేవలు అందించేందుకు నిత్యం అందుబాటు ఉంటామని ఆమె తెలిపారు.

# కండ బలం కంటే సంకల్ప బలం గొప్పది

- హిందూ దర్మం విశిష్టతను, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు - జిల్లా పార్టీ,తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద 159 వ జయంతి ఉత్సవాలు

- వైసీపి ప్రజావ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా - 'శ్రమదానం' కార్యక్రమం







శ్రీకాకుళం (విజయభాను న్యూస్) :ఉక్కు లాంటి కండలు(శారీరక) బలం కంటే సమాజానికి మేలు చేసే సంకల్ప బలం గొప్పదని అది యువత అలవరచు కోవాలని యువతకు స్ఫూర్తి ప్రధాత అయిన స్వామి వివేకానంద గారి బోధనలు ఆచరణీయమని శ్రీకాకుళం నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, రాష్ట్ర తెలుగుయువత ప్రధాన కార్యదర్శి కొర్ను నాగార్జున ప్రతాప్, శ్రీకాకుళం పార్లమెంటరీ తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు అన్నారు.

బుధవారం స్వామి వివేకానంద 159 వ జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర తెలుగుయువత పిలుపు మేరకు శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షులు మెండ దాసునాయుడు ఆధ్వర్యంలో ముందుగా స్థానిక ఎంపీ కార్యాలయం లో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ దర్మం విశిష్టతను, భారత దేశసంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్ప దేశ ఖ్యాతిని పెంచిన మహనీయులు ఆయన అని అలాగే ఈ దేశ యువతే దేశానికీ తరగని సంపద అని వారే భవిత అని, యువత కు ఎన్నో విలువైన బోధనలతో వారికి స్ఫూర్తి గా నిలిచారని, భారతదేశం యొక్క గొప్పదనం తెలియాలంటే స్వామి వివేకానంద ని చూస్తే తెలుస్తోందని రవీంద్రనాథ్ ఠాకూర్ చెప్పడం బట్టే తెలుస్తోందని స్వామి వారి గొప్పదనం అని నిత్యం శ్రమించే వారికి ఓటమి దాసోహం అంటోందని, భయం లేని వారు, ఆత్మవిశ్వాసంతో ఉన్నవారి జీవితం లో గొప్ప విజయాలు సాధించగలరని, ఉక్కు కండరాలు బలం కంటే మన సంకల్ప బలం గొప్పదని అదే యువత బంగారు భవిష్యత్ కు ఎంతో మేలు చేస్తోందని దేశానికి మంచిదని స్వామి వివేకానంద యువత కు మార్గదర్శకులుగా నిలిచారని నేటి యువత ను మాత్రం ఈ వైసీపీ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి నిలువునా ముంచి వేసిందని కొన్ని లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారం లోకి వచ్చాక జాబ్ లెస్ క్యాలెండరు తో యువత ను మోసం చేసారని అయినా యువత మనో దైర్యం కోల్పోకుండా పోరాడాలని అనుకున్నది సాధించాలని అదే స్వామి వివేకానంద గారికి మనం ఇచ్చే ఘన నివాళులు అని వారు అన్నారు.

**వైసీపి ప్రజావ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా 'శ్రమదానం' కార్యక్రమం :**

అనంతరం వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు కు నిరసనగా స్థానిక ఎల్ బి ఎస్ కాలనీ లో యువత నాయకులు అంతా కలిసి "చెత్తను ఎత్తి శ్రమదాన కార్యక్రమం" నిర్వహించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు బలగ చెంగలరావు,రాష్ట్ర యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ రెయ్యి, ప్రీతిష్ చంద్ర, కార్యదర్శి దుంగ భాస్కర్, శ్రీకాకుళం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు కైబాడి రాజు, ప్రధాన కార్యదర్శి రోణంకి కళ్యాణ్, పార్లమెంట్ నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి సాధు వెంకటేష్ ( బుజ్జి ) టీడీపీ డివిజన్ ఇంచార్జిలు విభూది సూరిబాబు, తాళ్లూరి నవీన్, కరగాన రామ్మోహన్ యాదవ్ (రాము), జాక శ్యాంసుందర్, శ్రీకాకుళం నియోజకవర్గం యువత కార్యదర్శి చెన్న రమణ, సాధు శ్రీను, యువత నాయకులు బస్వా నాని, బుక్కా యుగంధర్, రెడ్డి శివ, అల్లు తారక్, రామన్న, విజయ్, ధను బాద్నా, బలగ సంతోష్, నాయుడు జిల్లా నలుమూలల నుండి తెలుగుయువత నాయకులు, పెద్ద ఎత్తున క్యాడర్, అభిమానులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

***- బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు నీరు కొండ వీరన్న చౌదరి***



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : రెండేళ్ల సర్వీసు పూర్తి చేసిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను క్రమబద్ధీకరణ బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు నీరు కొండ వీరన్న చౌదరి డిమాండ్ చేశారు. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం డిపార్టమెంటు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారరందర్నీ డెక్లరేషన్ చేసి పిఆర్సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సచివాలయాల ఉద్యోగుల కోరికలో న్యాయముందన్నారు. సచివాలయ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని వారి కోరిక న్యాయపరంగా ఉందన్నారు. వారికి మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల అనంతరం రెగ్యులరైజ్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు .ఓ టి ఎస్ వసూళ్లలో సచివాలయ ఉద్యోగులు కీలకం కాగా ప్రస్తుతం చేస్తున్న నిరసన ఆపి డ్యూటీ లో జాయిన్ అవ్వాలని ఆ పై అధికారులు బెదిరించడం తగదని పేర్కొన్నారు. వారి న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వార్డు సచివాలయంలో పనిచేస్తున్న వారికి రూ15000 జీతం తీసుకుని వారికి రేషన్ కార్డు రద్దైందని ఏ విధమైన ప్రభుత్వ సహాయం అందకుండా పోయిందన్నారు. అర్హత ఉన్న వారందరికీ పి ఆర్ సి 2015 ప్రకారం జూనియర్ అసిస్టెంట్ పేస్కేలు అమలు చేయాలన్నారు. రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, 4డిఏలు తప్పకుండా ఇవ్వాలన్నారు. ప్రస్తుత పీఆర్సీ 2021 ప్రకారం రూ 25,940 మాస్టర్ పేస్కేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగుల్లో మరణించిన వారికి కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామక ఉద్యోగం ఇవ్వాలన్నారు. అదే విధంగా ఈ హెచ్ ఎస్, హెల్త్ కార్డులు కూడా మంజూరు చేసి వారిని అన్ని విదాలుగా ఆదుకోవాలని కోరారు.

# నగరంలో విజువల్ పోలీసింగ్



విశాఖపట్నం సిటీ (విజయభాను న్యూస్): విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఐపీఎస్ వారి ఉత్తర్వుల మేరకు విశాఖపట్నం సిటీ లోని పోలీస్ స్టేషన్ల క్రైమ్ ఎస్ ఐ లు మరియు ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది తో వారి వారి పోలీస్ స్టేషన్ పరిధిలో రానున్న వైకుంఠ ఏకాదశి మరియు ముఖ్య పండగ లను దృష్టిలో పెట్టుకొని, ముఖ్య దేవాలయాల వద్ద, బంగారు షాపులు వద్ద, బ్యాంకుల వద్ద, ఏటీఎం సెంటర్ల వద్ద, గృహ సముదాయాలు వద్ద, వాణిజ్య సముదాయాల వద్ద ప్రజలను నేరములు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ఆటో తో బ్యానర్ల ద్వారా, స్లైడింగ్గుల ద్వారా, కరపత్రాల ద్వారా, అవేర్నెస్ మీటింగులు నిర్వహించడం ద్వారా, ప్రజలను జాగృత పరిచే, యాంటీ స్నాచింగ్ బిట్లు, పార్కింగ్ ప్లేస్ లు వద్ద బిట్లు నిర్వహిస్తూ విజువల్ పోలీసింగ్ విధులు నిర్వహించడమైనది.

## మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో

# ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మిడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి.సంప్రదాయ దుస్తులతో నాయకులు, కార్యకర్తలూ ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగవల్లులు, గొబ్బెమ్మలు, కోలాటాలు, ధాన్యపు రాశుల వద్ద నృత్యాలూ చేసి పండుగ సందడి చేశారు. చెరకు గడలు, పొంగళ్లు, ఎద్దుబళ్లు, గాలిపటాలతో సంక్రాంతిని కళ్లకు కట్టేలా సాంస్కృతిక కార్యక్రమాలు సాగాయి. భోగి మంటలు, గంగిరెద్దు శుభాశీస్సులు వంటివి ప్రత్యేక ఆకర్షణగా కనువిందు చేశాయి. సరదాగా కోడి పుంజులను పందాలకు దింపి ఆటలు ఆడారు. అనంతరం సంప్రదాయక సంక్రాంతి పిండి వంటలతో అతిధి సత్కారాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి, రాష్ట్ర ప్రజలకు నవ క్రాంతిని తేవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో సంక్రాంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రజలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు, బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్, మహిళామోర్చా జిల్లా అధ్యక్షురాలు సుజాతారాజ్ లు సంక్రాంతి ప్రాధాన్యత వివరిస్తూ భోగి మంటల్లో కరోనా కాలిపోవాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందించారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ ఆధ్వర్యాన తీవ్రవాది దిష్టి బొమ్మను భోగి మంటల్లో తగులబెట్టారు. సాంప్రదాయాలను గుర్తు చేస్తూ మహిళా మోర్చా ఈ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విశాఖలో కరోనా వ్యాప్తి ఆందోళనకరంగా ఉందనీ, అర్హులంతా వాక్సిన్ వేయించుకుని కరోనా జాగ్రత్తలు పాటించాలనీ కోరారు. బూస్టర్ డోస్ మొదలైనందున అది కూడా అర్హులంతా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకలలో బీజేపీ రాష్ట్ర అధికారప్రతినిధి డా. సుహాసినీ ఆనంద్ లు బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వివిఎస్ఎన్.కొప్పిశెట్టి, జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్ వర్మ, బోగాది స్వామి నాయుడు జిల్లా కార్యదర్శి ధానేష్, చల్ల మంజుల, బీజేపీ దక్షిణ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొప్పలరామ్ కుమార్, బీజేపీ భీమిలి నియోజకవర్గ కోఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు మరియు నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 10 ఫాగింగ్ మెషీన్‌లు అందజేత




పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ ద్వారా 14 పంచాయతీల కు సుమారు 7 లక్షల 50 వేలు గల విలువ చేసే 10 ఫాగింగ్ మెషీన్ లు పరవాడ మండల ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరవాడ మండల ఎంపిపి పైల వెంకట పద్మ లక్ష్మీ మాట్లాడుతూ గ్రామాల్లో దోమల నివారణకు స్వచ్ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరు అయిన 14 పంచాయతీ ల కు ఫాగింగ్ మిషన్లు రావటం చాలా సంతోషంగా ఉంది అన్నారు.అలాగే పల్లెటూరు కూడా పట్టణలలో ఉపయోగించే అదునతమైన అత్యంత ఖరిదైన పరికరాలను పంచాయితీలకు జగనన్న అందజేస్తున్నారని పంచాయతీలను సుంధమైన పంచాయతీలాగా తీర్చిదిద్దెందుకు పంచాయతీ సిబ్బంది,కార్యదర్శులు, సర్పంచ్ లు,ఎం.పి.టి.సి లు కృషి చేయాలి అని తెలిపారు.వీటిని పూర్తి స్థాయి లో వినోయోగించి దోమల నివారణకు కృషి చేయాలని కోరారు.

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వాక్సిన్ వేసుకోవాలని,మాస్కలు ఖచ్చితంగా ధరించేలాగా చర్యలు తీసుకోవాలని, వాక్సినేషన్ వందశాతం జరిగే ల ప్రజా ప్రతినిధులు అందరూ చొరవ చూపాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు ,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు , పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు,పరవాడ ఎమ్ పిడిఒహేమ సుందరరావు, ఇఒఅర్ డి పద్మజ, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు, వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, పి. బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రపు వరలక్ష్మి, పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, నాయుడు పాలెం ఎంపీటీసీ అభ్యర్థి బండారు కృష్ణ బాబు, కలపాక ఎంపీటీసీ సప్ప ప్రభ సన్యాసిరావు, వై.సి.పి నాయకులు పైల సత్యనారాయణ(బొబ్బిలి) , గంగరాజు, దాదా నాయుడు, బండారు శ్రీను, పైల పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి లు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడే సింహాద్రినాథుని ఉత్తర ద్వార దర్శనం

## కోవిడ్ నిబంధనలను పాటిస్తూ స్వామిని దర్శించుకోవాలి : ఈఓ సూర్యకళ





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి కొలువైవున్న సింహగిరిపై వైకుంఠ ఏకాదశి కి విస్తృత ఏర్పాట్లు. ముక్కోటి ఏకాదశి గురువారం అప్పన్నస్వామి వైకుంఠవాసునిగా ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ ఉత్సవానికి సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ స్వామివారిని దర్శించుకోవాలనిఈ ఓ సూర్యకళ తెలిపారు .నేడు వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యారాధనలు నిర్వహించనున్నట్లు వైదిక వర్గాలు తెలిపారు. అనంతరం వైకుంఠ వాసునిగా స్వామివారిని శేషతల్ప వాహనం పై ఆశీనులును కావించి భేడా తిరువీధి సేవాకాలం నిర్వహించి 5 గంటలకు ఉత్తరద్వారం లో ముందుగా ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు కు తొలిదర్శనం కల్పించిన అనంతరం ఉత్తర రాజగోపురంలో సామాన్య భక్తులకు దర్శనాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు .భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్స్ మంచినీరు ప్రత్యేక ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయంలోని ఉత్తరద్వారంతోపాటు ఉత్తర రాజగోపురాన్ని పూల లంకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తర రాజ గోపురంలో స్వామివారిని తెల్లవారు 5 గంటలనుండి 11 గంటలవరకు భక్తులకు దర్శనాలు కల్పించ నున్నట్లు దర్శనం టిక్కెట్లు 100 ,300,500 రూ లలో అందుబాటులో ఉంచినట్లు ఈ ఓ తెలిపారు

# పండగల వేళ అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు



కంచరపాలెం (విజయభాను న్యూస్) : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల నుండి అధిక చార్జీలు చేస్తే కఠిన చర్యలు తప్పవని రవాణా శాఖ ఉప కమిషనర్ రాజారత్నం బుధవారం ఒక ప్రకటన ద్వార పేర్కొన్నారు. ఈ మేరకు జనవరి 8 న నుండి18.వరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా 8వ తేదీ నుండి 12 వతేదీ వరకు సి.సి బస్సులలో సరుకు రవాణా కేసులు ఇతర కేసులు కలిపి మొత్తం 89 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. 1.80 లక్షల జరిమానా విధించినట్లు వివరించారు. అధిక చార్జీలు వసూలు చేసే బస్సులను సీజు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అధిక చార్జీలు వసూలు చేస్తే కార్యాలయంలో ఫిర్యాదు చేయాలనీ సూచించారు. అధిక చార్జీలు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు వస్తే వారి పై చర్యలు తీసుకుంటామని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# సంక్రాంతి సంబరాలు ముగ్గులు పోటీల్లో పాల్గొన్న కె.కె రాజు





అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వార్డు శ్రీనివాసనగర్, అక్కయ్యపాలెం 80ఫీట్ రోడ్డు 43వార్డులో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మహిళల కోసం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె.కె రాజు హాజరై ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొని తెలుగుదనం ఉట్టిపడేలా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కెకె రాజు మాట్లాడుతూ తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలకు చిహ్నమైన ముగ్గులు సంక్రాంతి పండుగకు మరింత శోభను తెచ్చిపెడతాయన్నారు.

అనంతరం ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, మీసాల అప్పారావు, తిరుపతిరావు, రమణ, వెంకట్, ఖాదర్, వల్లి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధిలో వైభవంగా తెప్పోత్సవం

భద్రాచలం: భద్రాచలం రామాలయంలో బుధవారం సాయంత్రం తెప్పోత్సవం వైభవంగా జరిగింది. భక్తరామదాసు కాలం నుంచి పవిత్ర గోదావరిలో ఈ ఉత్సవం చేస్తున్నారు. ముక్కోటి ఉత్సవాల్లో వైకుంఠ ఏకాదశికి ముందు రోజు సాయంత్రం దీన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కరోనా ఆంక్షల నేపథ్యంలో గోదావరిలో ఈ వేడుక చేయలేదు. బేడా మండపం సమీపంలోని పుష్కరిణిలో స్వామి వారి తెప్పోత్సవం నిర్వహించారు. కొవిడ్ నిబంధనల మేరకు భక్తులను అనుమతించకుండా నిరాడంబరంగా వేడుకలు చేశారు. గోదావరి నుంచి తీర్థబిందెలు తీసుకొచ్చి సంప్రోక్షణ చేశారు. స్వామి, అమ్మవారి విగ్రహాలను మేళతాళాల మధ్య ప్రధాన ఆలయం నుంచి మండపానికి తీసుకువచ్చారు. అనంతరం రాములోరిని హంసవాహనంపై ఉంచి తెప్పోత్సవ పూజలు చేశారు.

# క్రీడలను ప్రోత్సహిస్తాం

**- డీ.ఆర్.ఎం. అనూప్ కుమార్ సేతుపతి**

**- ఘనంగా ప్రారంభమైన మార్వాడి క్రికెట్ ప్రీమియర్ లీగ్**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): మార్వాడి క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను, యువతను ప్రోత్సహించేలా క్రీడలకు వాల్తేరు డివిజన్ రైల్వే శాఖ ఎప్పుడూ ముందుంటుదని డీ.ఆర్.ఎం. అనూప్ కుమార్ సేతుపతి అన్నారు. రైల్వే గ్రౌండ్ లో 'మార్వాడి క్రికెట్ ప్రీమియర్ లీగ్' ను బుధవారం డీ.ఆర్.ఎం ముఖ్య అతిథిగా హాజరై ప్రారభించారు. కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ లకు ప్రోత్సహించేందుకు వాల్తేరు డివిజన్ ముందు ఉంటుందని చెప్పారు. మార్వాడి సోదర ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు రాజేష్ పగారియా మాట్లాడుతూ ఈ క్రీడలు నిర్వహించేందుకు రైల్వే గ్రౌండ్ మైదానం కేటాయించిన డిఆర్ఎం అనూప్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహాకాళి ఉద్యోగ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీలకు క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలియజేశారు. 16వ తేదీ వరకు రైల్వే గ్రౌండ్ వేదికగా ఈ పోటీలు ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతాయనీ వెల్లడించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి గా రూ.31,000, రెండవ బహుమతి రూ. 21000 అందించనున్నట్లు చెప్పారు. మొత్తం 12 టీములు నుండి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



విశాఖపట్నం (విజయభాను న్యూస్): స్వామి వివేకానంద మార్గంలో యువత ఆలోచించాలి.జాయింట్ కలెక్టర్ అరుణ్ బాబు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బుధవారం ఉదయం కలక్టరు కార్యాలయం లో వివేకానంద చిత్ర పటానికి జాయింట్ కలెక్టరు అరుణ్ బాబు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వివేకానంద ఆదర్శ నీయుడని వారు చూపిన మార్గంలో యువత నడచు కోవాలన్నారు.వారి ఆలోచనలు ఆదర్శనీయ మన్నారు. తదుపరి జాయింట్ కలక్టరు, ఇటీవల యువజన సర్వీసుల శాఖ నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఒ శ్రీనివాస మూర్తి, , సెట్విస్ ఇన్‌చార్జి సి ఇ ఒ రమణమూర్తి, సెట్విస్ మేనేజరు, పలువురు అధికారులు , కలక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా 8 ప్రత్యేక రైళ్లు : దక్షిణ మధ్య రైల్వే




హైదరాబాద్: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా 8 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 14న నర్సాపూర్-విజయవాడ డెమూ, 13న విజయవాడ- నర్సాపూర్ డెమూ, మచిలీపట్నం- గుడివాడ మెమూ, గుడివాడ- మచిలీపట్నం మెమూ, 14న మచిలీపట్నం- గుడివాడ మెమూ, గుడివాడ- మచిలీపట్నం మెమూ, 13న విజయవాడ- మచిలీపట్నం మెమూ, 14న మచిలీపట్నం-విజయవాడ మెమూ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నగర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

# నగర మేయర్, కమిషనర్





విశాఖపట్నం (విజయభాను న్యూస్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ నగర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సంప్ర దాయంగా జరిగే భోగి మంటలను తారు రోడ్లపై వేయడం వలన తారు కరిగి రాళ్ళు తేలి గుంటలు ఏర్పడి రోడ్డు పాడగునని, దానివలన మన రోడ్లను మనమే పాడు చేసుకుంటాము. కావున, తారు రోడ్డుపై కాకుండా మట్టి రోడ్డుపైన భోగీ మంట వేసుకోవాలని, భోగీ మంటలు వీలైనంతవరకు పిడకలతో వేస్తే మంచిదని, టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు భోగీ మంటలలో వేయకుండా సహకరించాలని, స్వచ్ఛ సర్వేక్షన్- 2022లో భాగంగా భోగీ మంటలులో వేసిన వ్యర్థాలను వెంటనే తొలగించి జివిఎంసికి సహకరించాలని, దీర్ఘకాలంగా ఆరోగ్య సమస్యలు ఉన్న వారు పొగవద్దకు వెళ్లరాదని తెలిపారు.

సంక్రాంతి వేడుకలు ఇళ్లలోని సంప్రదాయంగా జరుపుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో జన సమూహంలో తిరగరాదని, కరోనా మూడవ దశను దృష్టిలో ఉంచుకొని, జాగ్రత్తలు పాటించి మాస్కులు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గీతం వర్సిటీలో స్వామి వివేకానంద, ఎల్లాప్రగడ జయంతి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): జాతీయ యువజన దినోత్సవం, స్వామివివేకానంద జన్మదినోత్సవంతో పాటు ప్రముఖ ఔషధ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతిని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ఆవరణంలోని డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు విగ్రహం వద్ద గీతం ప్రో వైస్ ఛాన్సలర్ (అకాడమిక్) ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ పి.రామారావు, ప్రొఫెసర్ శ్రీనివాస్ తదితరులు నివాళలర్పించారు. అనంతరం బాలుర వసతి గృహంలో జరిగిన వివేకానంద జయంతి ఉత్సవంలో స్వామివివేకానంద విగ్రహం వద్ద ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో గీతం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ రామ్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com